VISALAANDHRA, VIJAYAWADA-4, Phone 376

• • • Regd No H- 203

విశాలాంధ్ర

సంపుటి 14 సంచిక 157] విజయవాడ • 18-8-1964 మంగళవారం [6 పేజీలు 7 పై

'విశాలాంధ్ర'
చందా వివరాలు

	వీలంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7 00	7 75
ఒక మాసం	2 40	2 60

'పార్లమెంటులో చర్చ లేకుండానే ప్రణాళిక కత్తిరింపులు, ఇతర మార్పులు చేయ తగదు'

ప్రధానికి లోక్‌సభ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు హిరేన్ ముఖర్జీ లేఖ

ప్రస్తుత సంక్షోభంపై కూలంకష పరిశీలనకు త్వరలో పార్లమెంటు సమావేశం జరగాలని విజ్ఞప్తి

కలకత్తా ఆగస్టు 16

"ప్రణాళికలో ఏది ముందు ఏది వెనుక? ప్రణాళిక లక్ష్యాలు ఏవి? ప్రణాళిక ఏ విషయంలో మొగ్గుచూపాలి? మున్నగు విషయాలలో ప్రధానమైన మార్పులు ఏవైనా తీసుకు రావాలంటే వాటిని పార్లమెంటులో ముందు చర్చించాలి కాని ఇటువంటి చర్చ జరగకుండానే ఈ విషయాలలో చాల ప్రధానమైన మార్పులను చేస్తున్నట్లు ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ఇటీవల ప్రకటించారు ఇది చాలా అవాంఛనీయమైన వైఖరి" అని లోక్‌సభ కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీ శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రికి ఒక లేఖ వ్రాశారు

లేఖలో శ్రీ హిరేన్ ముఖర్జీ ఇలా తెలియజేశారు

ప్రధాని శాస్త్రి చేసిన ఈ ప్రకటన ప్రభుత్వ వరలలో ప్రస్తుతం ఉన్న గందరగోళాన్ని మరింత గందరగోళ పరిచింది. మీరు ప్రణాళికలో మార్పుల గురించి ఏవైనా ప్రకటన చేయదలిస్తే అందులోని మూల అంశాలలో ఏవైనా కత్తిరింపులు, మార్పులు చేయవలసివస్తే పార్లమెంటు సమావేశమయ్యేదాక వేచి వుండవలసింది. అంతేకాదు దర్చుకు అవకాశం ఇచ్చి ఉండవలసింది.

అందుచే ఇప్పుడైనా ఎంతత్వరలో పార్లమెంటు సమావేశం వీలైతే అంత త్వరలో ఈ విషయాలపై చర్చ జరగాలి ఈ చర్చజరగాలని మేము ఆడగనవసరం లేకుండా మీఅంతట మీరే ఆటువంటి చర్చ ఏర్పాటుచేస్తారని ఆశిస్తున్నాను

నేడు యావత్తు దేశాన్ని కుట్టముట్టిన అతీకరమైన ఆహార సంక్షోభం గురించి మీ ప్రభుత్వం తీవ్ర విమర్శలకు సంసిద్ధం కావలసి ఉంటుంది

ఆర్థికశాఖమంత్రి శ్రీ కృష్ణమాచారి కాన్వెన్షన్ సభలో ప్రవర్తించిన విధం పూర్తిగా పరిశీలించవలసి ఉంటుంది.

ప్రణాళిక గురించి ఇటీవల మీరు ప్రకటనలు చేయకముందు మీరు దీన్నిగురించి బహిరంగా ఏమనుకుంటున్నారో మీరు వివరించాలి అందుకు యావత్తు దేశప్రజలు ఎదురుచూస్తున్నారు. ముందు అనుకున్న ప్రణాళికా లక్ష్యాలను మీరువవర్తుల్లాటించుకొనాలని కూడా ఎదురు చూస్తున్నారు ఈరోగా మాకు కలిగ అనుమానాలను మీకు తెలియజేస్తున్నాము అందుపై జరూరుగా పార్లమెంటులో చర్చ జరగాలని కోరుతున్నాము

దక్షిణ మలయా తీరంలో దిగిన ఎనిమిది మంది ఇండోనీషియా పెరాట్రూపులను మలయా ప్రభుత్వం పట్టుకొన్నట్లు ప్రకటించారు

విజయవాడలో అధికధరల వ్యతిరేకసభ

విజయవాడ ఆగస్టు 16

నిత్య జీవితావసర వస్తువుల ధరలు మిన్నంటు తున్నాయని దీనితో ప్రజల జీవన పరిస్థితి దుర్భరమవుతుండటం వలనే దేశంలో నేడు యావత్ ప్రజానీకం కదలి ప్రభుత్వతోవ భూయిష్ట విధానాలకు వ్యతిరేకంగా ఆందోళన జరుపుతున్నదని పోటీ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ మోటూరు హనుమంతరావు నేడిక్కడ గాంధీనగర్‌లో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ అన్నారు

అధిక ధరలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు బహిరంగసభలు జరపవలసిందిగా పోటీ పార్టీ ఇచ్చిన పిలుపుననుసరించి నేడు ఊరి సభ జరిగింది

అంతకుముందు పట్టణంలో పెద్ద ఊరేగింపు జరిగింది ఇందులో వేలాదిమంది మహిళలు పాల్గొనడం ప్రత్యేకత పట్టణ ప్రధాన వీధులగుండా ఈ ఊరేగింపు సాగి గాంధీనగరం చేరుకుంది కిలో బియ్యం 46 పయిసాపైసలకు ఇవ్వాలని చాక దిపోలు తెరవాలని ప్రదర్శకులు నినాదాలిచ్చారు.

17 సంవత్సరాల కాంగ్రెసు ప్రభుత్వ హయాంలో ప్రజలను ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కూడా వడిష్కారం కాకేదని నేటికీ ఆహార ధాన్యాలను అను దిగుమతి చేసుకోవలసిన దుర్గతిలో ఉన్నామని శ్రీ హనుమంతరావు అన్నారు నేడు ఎర్పడిన ఆహార కొరత కృత్రిమమైనదని దొంగనిల్వలకు బయటకు లాగాలని న్యాయంకు జాతీయం చేయాలని, భూసంస్కరణలను అమలు పరచాలని ఆయన అన్నారు

నెలకు రూ 200 లోపు ఆదాయం వచ్చేవారికి కిలో 46 పైసలకు బియ్యం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

అధికధరల వ్యతిరేక ఆందోళనలో కాంగ్రెసు, స్వతంత్ర జనసంఘ పార్టీలతో కలిసి పనిచేయటానికి తాము సంసిద్ధంగా ఉన్నామని ఆయన ప్రకటించారు.

సభకు శ్రీ బూరాడ సీతారామయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె ఎల్ నరసింహం పోటీ పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి శ్రీ మాని కొండ సుబ్బారావుగారులు కూడ తమసభలో ప్రసంగించారు

ప్రధాని నివాసం ఎదుట 300 మంది గృహిణుల ప్రదర్శన

న్యూఢిల్లీ ఆగస్టు 16

అధిక ధరలకు నిరసనగా ప్రధాని నివాసం ముందు 300 మంది గృహిణులు నేడు బైఠాయింపు సమ్మె చేశారు వీరందరూ ఈ రోజు నిరాహార దీక్షను కొనసాగించారు.

అఖిల భారత జనసంఘ మహిళా విభాగం అధ్వర్యంలో ఈ బైఠాయింపు, నిరాహార వ్రతం నిర్వహించబడ్డాయి

అధికధరల నివారణకు తీసికోదగు చర్యలను గురించి ఒక విజ్ఞప్తి పత్రాన్ని ప్రధానికి ప్రతినిధివర్గం సమర్పించింది

51 మంది కార్యకర్తలలో దశాలవారీగా రేపటినుండి 10 రోజులు ప్రధాని నివాసం ఎదుటల నిరాహారవ్రతాన్ని సాగిస్తారని జన సంఘం ప్రకటించింది.

పెట్టుబడిదారులకు రక్షణ



రాష్ట్ర ప్రణాళికా బోర్డు సభ్యులుగా పారిశ్రామికవేత్తలను వర్తకులను రాజస్థాన్ ప్రభుత్వం నియమించింది (శంకర్స్‌వీక్లీ సౌజన్యంతో)

బూటకపు సహకార సంఘాలపై విచారణ

కమిటీని నియమిస్తున్నట్లు శ్రీ ఎ. కె. డే ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 17

బూటకపు సహకార సంఘాల సమస్యను పరిశీలించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర సహకారశాఖ మంత్రి శ్రీ ఎస్ కె డే నేడిక్కడ ప్రకటించారు

ఈ సూచన కమిటీకి రాజస్థాన్ శాసనసభ స్పీకరు శ్రీ రామ్నివాస్ మిర్ధా నాయకత్వం వహిస్తారు.

సహకారోద్యమంపై సంపూర్ణ విచారణ జరిపి ఆ ఉద్యమం తన కార్యపై తాను నిలబడేందు కవసరమైన చర్యలను ఈ కమిటీ సిఫార్సు చేస్తుంది

సహకార సంఘాల అవ్యవస్థల కార్యదర్శుల సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ నేడిక్కడ శ్రీ యస్ కె డే. ఈ ప్రకటన చేశారు ఈ సమావేశం 2రోజులుజరుగుతుంది.

ఆహార ధాన్యం దొంగ నిల్వలను బయటపెట్టి నక్రమంగా పంపిణీ చేయటంలో సహకార సంస్థలు తమ బాధ్యతను నిర్వహించాలని ఆయన అన్నారు.

ఆహార ధాన్యాలు దొంగతనంగా నిల్వచేయబడటంవలన ధరలు మిన్ను ముట్టుతున్నాయన్నారు

సహకార సంఘాలు శిక్షణ, విద్యా సరకాల విషయంలో ప్రభుత్వంపై ఆధారపడుతున్నాయని శ్రీ యస్ కె. డే వివరించారు ఈ విధంగా సహకార సంఘాలు స్వయంశక్తి సాధించకుండా ప్రభుత్వంపై ఆధారపడటం చాలా విచారకరమని అందుపై సంఘాలు ఆత్మవిమర్శ చేసికోవలసి వుంటుందని ఆయన అన్నారు

'భారత్ బంద్'పై యస్. యస్. పి వైఖరి

న్యూఢిల్లీ ఆగస్టు 18

సెప్టెంబరు 7 న "భారత్‌బంద్" కు పిలుపునిస్తూ ఇచ్చిన పిలుపు పట్ల యస్ యస్ పి తీసుకోవలసిన వైఖరిని గురించి సంయుక్త సోషలిస్టుపార్టీ జాతీయ అడ్‌హాక్ కమిటీ సమావేశంలో రేపు నిర్ణయం తీసుకోబడుతుంది

ఆహార ధాన్యాల అధిక ధరలకు వ్యతిరేకంగా వివిధ వర్గ పక్షాలలో కలసి ఆందోళన ఉద్యమాన్ని సభిపే విషయంలోకూడా సమావేశం ఆలుదు రోజునే తీర్మానాలు చేయబడ్డాయి ఆగస్టు 15 న ఈ సమావేశం ప్రారంభమైంది 3 రోజులపాటు ఈ సమావేశం జరుపబడుతుంది

వివిధ రాష్ట్రాలలోని ఆహార పరిస్థితిని ఈ రోజు పాయంత్రం సమావేశంలో సమీక్షించారు ధరల తగ్గుదలకు తక్షణ చర్యలను తీసికోవలసిందిగా ప్రభుత్వంపై వత్తిడి తీసికొనివచ్చేందుకు వివిధ రాష్ట్ర కాంగ్రెస్ భవిష్యత్ కార్యక్రమాలపై తీర్మానాలు రేపు చేయబడతాయని తెలుస్తోంది

తపతమ రాష్ట్రాలలోని ఆహార పరిస్థితిని రాష్ట్ర కాంగ్రెస్ ప్రతినిధులు కమిటీకి నేడు తెలియజేశారని యస్ యస్ పి సంయుక్త కార్యదర్శి శ్రీ ప్రేమ్‌భసిన్ తెల్పారు

నేటి ఉదయం సమావేశంలో వివిధ రాష్ట్రాలలో తమకున్న బలాలను సమీక్షించటం జరిగిందని శ్రీ ప్రేమ్‌భసిన్ పత్రికా విలేకరులతో తెల్పారు

సైప్రస్‌కువ్యతిరేకంగా అమెరికా, బ్రిటన్ల కుట్ర

దీని దుష్పరిణామాలను టర్కీ అనుభవించితీరుతుందనికృశ్చేవ్ హెచ్చరిక

మాస్కో ఆగస్టు 18

"శాంతియుతంగా జీవిస్తున్న సైప్రస్ ప్రజలపై బాంబులవర్షం కురిపించేందుకు టర్కీని ప్రేరేపించి సైప్రస్‌కు వ్యతిరేకంగా అతి దారుణమైన సామ్రాజ్యవాద కుట్రకు అమెరికా బ్రిటన్‌లు పాల్పడ్డాయని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నేడు కిర్గిజియా రాజధాని ఫ్రున్జేలో ప్రసంగిస్తూ అన్నారు

సైప్రస్‌పై ఎవరు దాడికి పూనుకున్నప్పటికీ సైప్రస్‌కు అండగా తమ దేశం నిలబడగలదని సోవియట్ ప్రభుత్వం విన్న ఒక ప్రకటన చేసింది.

కృశ్చేవ్ తన ప్రసంగంలో యింకా యిలా అన్నారు:

సైప్రస్‌పై బాంబు విమానాలు బాంబులను ప్రయోగించి వృద్ధులు స్త్రీలు మరి పాపాలతో సహా సైప్రస్ జనాభాను సర్వనాశనం చేస్తే దానికి తగ్గ ప్రతిఫలం టర్కీ అనుభవించి తీరుతుందని టర్కీ ప్రభుత్వాన్ని మేం హెచ్చరిస్తున్నాం"

నాటో కూటమిలో టర్కీ సభ్యురాలు ఈ దుర్రాక్రమణ పూరిత సైనిక కూటమి యొక్క విధానాలను నిర్ధయించే శక్తుల పూర్తి ఆధీనంలో టర్కీ బతుకుతూంది అందుచేత సైప్రస్‌పై జరిగిన దాడికి సైప్రస్‌కు వ్యతిరేకంగా పాగిన సామ్రాజ్యవాద శత్రులకు చెందిన ఈ ఉచ్చు వాషింగ్టన్ లండన్‌లదే నని ప్రతిఒక్క మనిషి నూచిస్తోంది.

గ్రీకు టర్కీ జాతుల మధ్య జాతి వైషమ్యాలను రెచ్చగొట్టడంద్వారా సైప్రస్‌ను తిరిగి ఆక్రమించుకోవాలని ఇప్పుడు సామ్రాజ్యవాదులు ప్రయత్నిస్తున్నారు. ఈ సామ్రాజ్యవాద లక్ష్యాలను దృష్టిలో పెట్టుకునే టర్కీని వీరు ప్రేరేపిస్తున్నారు

సైప్రస్ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకుని బాంబులతో దాడి జరపటం ద్వారా వివాదాలను పరిష్కరించుకోవడం నిరర్థకం, ఏ పత్రమోజనానికీ అది తోడ్పడదు

(మిగతా కథ పేజీలో)

మైనర్ ఇరిగేషన్‌కు మరో రు. 5 కోట్లు

కేటాయించే విషయమై కేంద్రప్రభుత పరిశీలన

న్యూఢిల్లీ ఆగస్టు 17

కేంద్ర ఆహార వ్యవసాయశాఖ ప్రణాళిక సంఘం కలసి 1964-65 లో మైనర్ ఇరిగేషన్ పథకాలకు భూసార సంరక్షణ పథకాలకు, వ్యవసాయోత్పత్తి పెంపుదలకుకలిపి మరో 5 కోట్లు కేటాయించే విషయమై పరిశీలించుతున్నాయి

మే జూన్ నెలల్లో వివిధ రాష్ట్రాలు సందర్శించిన కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ పరిశీలన దళాలు చేసిన సిఫారసులలో ఇది ఒకటి

ఆయా రాష్ట్రాలకు అతి జరూరుగా కావలసిన వ్యవసాయ యంత్రపరికరాలు ట్రాక్టర్లు విద్యుత్శక్తితో నడిచే డ్రిల్లింగ్ యంత్రాలు మున్నగువాటిని దిగుమతిచేసుకోడానికి ఎడేళ్ల ద్రవ్యాన్ని కేటాయించాలని కూడా ఈ పరిశీలక దళం సిఫారసు చేసింది ఈ విషయమై వ్యవసాయ - ఆర్థిక శాఖలమధ్య సంప్రదింపులు జరుగుతున్నాయి

ఈ పరిశీలక దళాలు సమర్పించిన వివేదికలను బట్టి వ్యవసాయ కార్యక్రమాలను శీఘ్రగతిని అమలుజరపడంలో కల్గుతున్న యిబ్బందులను తెలియజేశారు

ఈ యిబ్బందులను అధిగమించడానికి తగు మార్గాలను కూడా వీరు సూచించారు. కేంద్ర ప్రభుత్వం చర్యతీసుకోవలసిన సూచనలను ఇప్పుడు ఆహార వ్యవసాయశాఖ ప్రణాళికా సంఘం పరిశీలిస్తున్నాయి ఇందులో సిమెంటు ఉక్కు ఎరువుల కోటాలు పంపిణీ సహకార రుణాలశాఖలకు ఇంకా నిపుణులైన వారిని నియమించవారిని తరిపీదుచేయడం మున్నగునవి ఉన్నాయి

రాష్ట్ర మంత్రివరాలు వ్యవసాయోత్పత్తి గురించి నియమించిన మంత్రివర ఉపసంఘాలు నెలకొకసారి సమావేశమై తాము ఎదుర్కొంటున్న చిక్కులగురించి చర్చించాలని ప్రణాళిక సంఘం తెలియజేసింది

1964 65 లో వివిధ రాష్ట్రాలకు కలిసి మొత్తం 150 కోట్లు వ్యవసాయానికి కేటాయించారు గత సంవత్సరం కేటాయించిందిరు. 110 కోట్లు మాత్రమే అదనంగా యివ్వడం కేటాయించిన 40 కోట్లతో సాంద్ర వ్యవసాయం పశుపోషణ పాడి పరిశ్రమ తోటలపెంపకం మత్స్య పరిశ్రమ తదితరాలకు కేటాయించారు ఈదు 40 కోట్లుగాక యివ్వడం మైనర్ ఇరిగేషన్‌కు మరో రు 5 కోట్లు కేటాయించే విషయం పరిశీలించుతున్నారు

రాష్ట్ర ప్రభుత్వాలు భూగర్భ నీటి వనరుల ఉపరితలంలో నీటి వనరుల గురించి పరిశీలన జరుపడానికి సాంకేతిక దళాలను నీర్వరదాలి ప్రస్తుతం ఉన్న మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను

ఆసియా - ఆఫ్రికా రాజ్యాల సభలో రష్యా ప్రాతినిధ్యం

పట్టుబట్టరాదనిరష్యానిర్ణయం

న్యూఢిల్లీ ఆగస్టు 18

వచ్చే సంవత్సరం మార్చిలో జరిగే ఆఫ్రో - ఆసియారాజ్యాల మహాసభలో తన ప్రాతినిధ్యం గురించి పట్టుబట్టరాదనే సోవియట్ ప్రభుత్వం నిర్ణయాన్ని భారత ప్రభుత్వానికి తెలియ చేసింది

ఆసియా - ఆఫ్రికా రాజ్యాల మహాసభలో పాల్గొనే హక్కు రష్యా కున్నదనీ అందువల్ల ఆ దేశాన్ని ఆహ్వానించాలనీ జకార్తాలో జరిగిన సన్నాహక సమావేశంలో భారతదేశం ప్రతిపాదించింది.

సింహళం మరికొన్ని ఆసియా ఆఫ్రికా దేశాలు భారత ప్రతిపాదనను బలపరిచాయి లాగోశ రీత్యాను అలాగే ఇతర విషయాల దృష్ట్యాహ రష్యాను ఆహ్వానించ వచ్చునని ఆ దేశాలు గట్టిగా చెప్పాయి

భారత ప్రతిపాదనవైపు తీవ్రంగా వ్యతిరేకించింది పాకిస్తాన్‌కూడా చైనాను కొంత వరకు బలపరిచింది లొగోశరీత్యా రష్యాకు ఈ మహాసభలో పాల్గొనే హక్కున్నదా అని ప్రశ్నించింది

ఆసియా ఆఫ్రికా సమైక్యతా సమస్యను చైనా గుదురుగోళ వరదకుండా చేయాలనే దృష్టితోనే రష్యా ఈ సూచనను చేసిందని పరిశీలకులు భావిస్తున్నారు.

అయితే ఈ సమస్య ఇక ముగిసిందని అనుకోరాదనీ, సమయాన్నిబట్టి తిరిగి దీనిని పైకి తేవచ్చుననీ భావిస్తున్నారు

ఈ విషయమై తుది నిర్ణయాన్ని సిబరాగ్ వరకే జకార్తా సమావేశం వదలివేసింది.

'హైద్రాబాద్ బంద్'

నగర కమ్యూనిస్టు సమితి పిలుపు

హైద్రాబాద్ ఆగస్టు 17

అధికధరలకు వ్యతిరేకంగా హైద్రాబాద్ బంద్ జరపాలని నగర కమ్యూనిస్టుసమితి నిర్ణయించింది

ధరలను అదుపులో పెట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని నేటికికూడ అధిక ధరలు నిరోధనకు ప్రభుత్వం ఎట్టి చర్యలు తీసుకోనందున దీనికి అసమ్మతిగా హైద్రాబాద్ బంద్ జరపాలని సమితి తన ప్రకటనలో పేర్కొన్నది.

ఇతర ట్రేడ్ యూనియన్ సంస్థలతోను పార్టీలతోను చర్చించినమీదట హైద్రాబాద్ బంద్ తేదీ నిర్ణయం చేయబడుతుందని ఆ ప్రకటనలో ఉంది

సెప్టెంబరు 4 వ తేదీనుండి గోరా సత్యాగ్రహం

మంత్రుల ఆడంబరాలకు వ్యతిరేకంగా

హైద్రాబాద్ ఆగస్టు 17

మంత్రుల ఆడంబరాలకు దుబారాఖర్చుకు వ్యతిరేకంగా సెప్టెంబరు నాల్గవతేదీనుండి తాను [illegible] నేడిక్కడ సత్యాగ్రహం చేయనున్నట్లు [illegible] రావు (గ రా) నేడిక్కడ ప్రతికాగోష్ఠిలో తెలియచేశారు.

ముఖ్యమంత్రి ఇతర మంత్రుల నివాస భవనాల ఎదుట ఈ సత్యాగ్రహం కొనసాగిస్తానని ఆయన అన్నారు.

ఈ సత్యాగ్రహంలో పాల్గొనేందుకై ఇతర రాష్ట్రాలకువెందిన వాలంటీర్లను కూడ తాను ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు మంత్రులు విందులకు హోటళ్యమ్ స్థలాలవద్ద లేదా మంత్రులచే విందులు ఏర్పాటుచేయబడే స్థలాల వద్ద కూడ పికెటింగ్ జరుగుతుందని శ్రీ గోరా అన్నారు

ఆడంబరాలను విడనాడి, సామాన్య మానవుని జీవిత స్థాయిలో జీవించవలసిందిగా కేంద్ర హోంమంత్రి శ్రీనందాకు రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఆయన వ్రాసిన లేఖలను పత్రికా గోష్ఠిలో చదివి వినిపించారు.

మంత్రులు చిన్న చిన్న గృహాలలో జీవించాలని తన వేతనాలలోను అంచెవ్వులలోను అధికభాగానికి కోత పెట్టాలని శ్రీ గోరా డిమాండ్ చేశారు

తూర్పుయూరపుతో వాణిజ్య సంబంధాలు

న్యూఢిల్లీ ఆగస్టు 15

1964 ఏప్రిల్ జూన్‌ల మధ్య భారత దేశపు ఎగుమతులు బాగా హెచ్చాయి 1963లో ఇదే కాలంలో కన్న 20 3 కోట్ల రూపాయల ఎగుమతుల ఆదాయం పెరిగింది గత సంవత్సరం ఇదే కాలంలో జరిగిన వ్యాపారంలో 130 కోట్లు లోటు వుండింది ఈ పెరుగుదల వలన అది 71 9 కోట్లకు తరిగింది తూర్పు యూరపు రాజ్యాలు ముఖ్యంగా సోవియట్ యూనియన్ ఈ వ్యాపారం పెరుగుదలలో సగానికి పైగా కారణం

దేశంలో నిలవలు పెరిగిపోతున్న గోగు నార వరుసలను పొగాకును తెప్పించుకోవలసిందిగా తూర్పు యూరపు రాజ్యాలను భారత వాణిజ్య శాఖ కోరిందనీ వాటు అమోదించారనీ తెలుస్తోంది

దాగుచేయడానికి భూసార సంరక్షణ కార్యక్రమాలద్వారా ఉపరితలంలో నీటి వనరులను క్షీణపరచడానికి ఇంకా ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి హెచ్చు వడ్డీ రేట్లు యివ్వడంద్వారా సహకార బ్యాంకులు ఎక్కువ డిపాజిట్లు సంపాదించడానికి ప్రయత్నించాలి

ఎరువుల ఉత్పత్తి ఈ ఏడు తగ్గింది గనుక విదేశాలనుండి ఎక్కువగా దిగుమతి చేసుకోవాలి రసాయనిక ఎరువులతోటాటు సమాజ వికాస కేంద్రాలలో సేంద్రియ ఎరువులను, పచ్చి ఎరువులను కూడా ఎక్కువగా తయారు చేసేటట్లు చూడాలి

ఈ పరిశీలక దళాలు ఈ పర్యాయం గ్రామ సీమలలో కూడా పర్యటించాయి. ఇ డు లో పార్లమెంటు సభ్యులు శాసన సభ్యులు కూడా పాల్గొన్నారు.

తిండిలేక ప్రజలు మాడుతుంటే మిల్లర్లతో తిమ్మా రెడ్డి విందులు

విజయవాడ ఆగస్టు 17

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికైన మీదట శ్రీ పెద్దిరెడ్డి తిమ్మా రెడ్డిగారు కృష్ణాజిల్లా కైనుమిల్లర్ల ఆహ్వానంపై విజయవాడవచ్చి వారితో సంప్రదింపులు జరిపి వెళ్ళిపోయారు.

అంతకు రెండు దినాల ముందు కాంగ్రెసు మంత్రి శ్రీ బలరామిరెడ్డిగారు కూడా వచ్చి అధికారులతో మిల్లర్లతో సంప్రదింపులు జరిపి వెళ్ళిపోయారు

శ్రీ బలరామిరెడ్డిగారు వత్తికా విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రొక్యూరు చేసిన బాపతు ఇంకా 21 వేల టన్నుల మిల్లర్లు ఇవ్వాల్సి వుందని ఈ తిండిగింజలను వేసరించిన నాటికి వున్న దరకే వారు యివ్వాల్సి వుంటుందని ఖండితంగా చెప్పారు. అయితే వారితో సంప్రదించేది దేన్ని గురించి అని అతగాడు ఏదో ఇతరవిధాల కొన్ని మినహాయింపుల గురించి అని జవాబు చెప్పారు

ఇక శ్రీ తిమ్మా రెడ్డిగారు మిల్లర్లు నిలవటం తడవుగా విజయవాడలోవచ్చి వ్రాలారు. ఆగస్టు 3 నుంచి రాష్ట్రం అంతటా ప్రజలు, కార్మికులు అంతా నిరసన ప్రదర్శనలు జరుపుతూండగా శ్రీ తిమ్మా రెడ్డిగారు మిల్లర్ల ఆహ్వానంపైన ఊరికివచ్చి వారితో విందులు అరగిస్తున్నారు. మొన్నటిరోజునే భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి దేశంలోవున్న ఆహార పరిస్థితిని దృష్టిలో వుంచుకొని ఇలాంటి విందులకు హాజరు కారాదని చూచించిన తర్వాత ఆ సూచన మేరకు కేంద్ర ఆరోగ్యమంత్రిణి డాక్టర్ సుశీలానయ్యర్ తాను యివ్వదలచిన విందును హడావుడిగా వాయిదా వేసిన తర్వాత నైనా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షపీఠంలోవున్న శ్రీ తిమ్మా రెడ్డిగారు యిలాంటి విందులకు, అందులోనూ ఆహారసమస్య పరిష్కారానికి ఏదో గుడ్డిలో మెల్లగానైనా పరిష్కరిందటానికి పూనుకొన్న ప్రభుత్వంలో సహకరిందక నిరాకరిస్తున్న మిల్లర్లతో విందులు కుదవటానికి తయారుకావటాన్ని ఇక్కడ సామాన్య ప్రజలు ఏవగించుకొంటున్నారు

మిల్లర్లసభలో శ్రీ తిమ్మా రెడ్డి ప్రసంగిస్తూ ఎంతసేపూ మిల్లర్లు "రైతులు వారి సమస్యలు వారికి పరిష్కారమార్గాల గురించి తప్పితే సామాన్య ప్రజలకు చవుక ధరలకు అందించే విషయం గురించి పల్లెత్తుమాట అనలేదు రైతులు అని తిమ్మా రెడ్డిగారు మాట్లాడినప్పుడల్లా వారి దృష్టిలో భూస్వాములే గాని చిన్న రైతులు కానేరరని విదితం అలాగే అంతకు ముందు వచ్చిన మంత్రి శ్రీ బలరామిరెడ్డిగారు తమకుగా నియుంచరవరాచేసేవాత్యత కేంద్రంపై నెట్టివేసి తమ ప్రభుత్వం ఏమి చేయలేదని చేతులు కడుక్కొని కూర్చునటం చూస్తే ఆహారసమస్య పరిష్కారం కోసం అన్ని తర్యణ తీసుకొంటున్నామని మంత్రులు చెప్పటంపట్టి బూటకం అని ప్రతిపక్ష పార్టీలు ప్రజా సంస్థలు ప్రతినిధులు చేస్తున్న విమర్శ ఎంతసహేతుకమైనదనిఇక్కడ భావిస్తున్నారు

ప్రజలకు తిండిపెట్టాల్సిన బాధ్యత కేంద్రం మీదట్లో గుర్తించటం తప్పితే ఆదరణలో ఏమీ చేయకపోటమేగాక మిల్లర్లకు వత్తాసుగా నిలబడుతూండడం వల్లనే కమ్యూనిస్టు పార్టీ ఆందోళన కార్యక్రమాని చేపట్టాల్సి వచ్చింది కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి ఒకరు ఇక్కడ అన్నారు. ఈ ఆందోళన ప్రారంభించడంతో రాజకీయ ప్రయోజనాల పాచికలు ఉద్దేశమని శ్రీ తిమ్మా రెడ్డిగారి అభిప్రాయమైతే పోనీ అప్రజలకు తిండిగింజలను తమక ధరలకు అందించి ఆ రాజకీయ ప్రయోజనాలను తాము పాడించుకొనరాదా అని ప్రశ్నించారు.

విశాలాంధ్ర

అమెరికా యుద్ధోన్మాదం, సోవియట్ శాంతికృషి

ప్రపంచం నలుమూలలా అగ్ని జ్వాలలు రగల్పుటమే అమెరికన్ సామ్రాజ్యవాదులు తమ పనిగా పెట్టుకున్నారు

ఉత్తర వియత్నాంపై అమెరికన్ విమానాల దురాక్రమణదాడి శాంతి కాముక ప్రపంచాన్ని దిగ్భ్రాంతి పరిచింది తాత్కాలికంగా ఆ దాడి తీవ్రత తగ్గినా తిరిగి ఆప్రాంతంలో ఉద్రిక్తతను రెచ్చగొట్టేందుకు అమెరికా యత్నిస్తునే ఉంది

దక్షిణ వియత్నాం ఈ పాటికే అమెరికా సైనిక స్థావరంగా మారింది ఐనా అన్ని కీలక స్థానాలలోనూ తమకు పూర్తిగా నమ్మకస్తులయిన కీలుబొమ్మలను ప్రతిష్ఠించటం అమెరికాఉద్దేశం అందుకనుగుణంగా ఇటీవల కొన్ని మార్పులు జరిగాయి

నిన్నటివరకు దక్షిణవియత్నాం ప్రధానిగా వున్న ఖాన్ నేడు అధ్యక్షుడయినాడు ప్రధాని పదవి రద్దుచేయబడింది నూతన రాజ్యాంగం ఏర్పడ్డది ఈ రాజ్యాంగంలో సర్వాధికారాలు అధ్యక్షునికే దఖలుపడ్డాయి అట్టి సర్వాధికారాలు అమెరికా నమ్మిన బంటు ఖాన్ చేతిలో నేడు కేంద్రీకృతమైనాయి అమెరికా దక్షిణ వియత్నాంలు కలిసి ఒకే ఉమ్మడి సైనిక వ్యవస్థను ఏర్పరచే యత్నాలు కూడా జరుగుతున్నాయి

దక్షిణ వియత్నాం మరింతగా అమెరికా వలసదేశం కావటమే ఈ మార్పుల పర్యవసానం అమెరికా ఎట్టి సాహసిక చర్యలకు పూనుకుని దక్షిణ వియత్నాం ప్రజలను యుద్ధ జ్వాలలకు గురిచేసినా నోరు మెదల్పని కీలుబొమ్మలు తెరపైకివచ్చారు

లావోస్‌లో అమెరికా సైనిక జోక్యం బాహాటంగా సాగుతూనే ఉంది పాథెట్‌లావో ప్రాంతంపై నిరంతరం అమెరికన్ విమానాలు [illegible] జరుగుతూనే ఉన్నాయి

ఆగస్టు 14 న పాథెట్‌లావో కేంద్రమైన ఖాంగ్‌ఖాపై అమెరికాకు చెందిన 20 జెట్ ఫైటర్ విమానాలు నాల్గు టి-28 విమానాలు జట్లుజట్లుగా దాడిచేయనని పాథెట్‌లావో వర్గాలు వెల్లడి చేశాయి ఇంతవరకు రెండు అమెరికన్ విమానాలను కూల్చివేసినట్లుకూడా ఆ వర్గాలు వెల్లడించాయి

దక్షిణ వియత్నాంకు పొరుగునవే ఉన్న తటస్థ రాజ్యం కాంబోడియా దక్షిణవియత్నాంస్వాతంత్రయోధులు కాంబోడియాలో తలదాచుకుంటున్నారని ఆరోపిస్తూ కాంబోడియాపై విషపదార్థాలను అమెరికా వెదజల్లుతున్నది ఇట్టి మారణకాండద్వారా 107 మంది పౌరులు మరణించారని కాంబోడియా వెల్లడించింది

ఈ అమానుషత్వాన్ని ఆసియా నిండిగా కాంబోడియా చేసిన ఎర్రాదును అమెరికా ప్రతినిధి స్టీవెన్సన్ ప్రోనిపుచ్చారు దక్షిణవియత్నాం కీలుబొమ్మ ప్రభుత్వం అమెరికాకంటె ముందుకు అడుగు ముందుకువెళ్ళి రసాయన పదార్థాలు మాత్రమే తాము చల్లుతున్నామని అవి ప్రమాదరహితమనిబుకాయిస్తున్నది

వియత్నాం లావోస్ కాంబోడియాలలో-మొత్తం ఇండోచైనా ప్రాంతంలో అమెరికా ఈ దురాక్రమణ చర్యను సాగించటంతో ఊరుకోవటం లేదు

ఆఫ్రికాలోని కాంగోలో ఇటీవలనే అధికారం చేజిక్కించుకున్న తమ కీలుబొమ్మ షోంబేకు మద్దతుగా విమానాలద్వారా అమెరికా సైనిక సహాయం అందచేస్తున్నది కాంగో అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకుంటున్నది

సైప్రస్‌లో బ్రిటిష్ సేనలు తిష్ట వేసి టర్కీ గ్రీక్ జాతీయుల మధ్య అంతరంగిక కలహాలను రెచ్చగొట్టి అదీని స్వాతంత్ర్యాన్ని హరించచూస్తున్నాయి ఈ చర్యకు అమెరికన్ సామ్రాజ్యవాదులు మద్దతిస్తున్నారు నాటోకూటమి సభ్యురాలైన టర్కీ సైప్రస్‌పై నిరంతరం విమానదాడులు సాగిస్తున్నది

ఆగ్నేయాసియా సైప్రస్ కాంగో-ఈ మూడు సామ్రాజ్యవాదుల దుష్టులకు కేంద్రాలుగా ఉన్నాయి

అమెరికన్ సామ్రాజ్యవాదులు బహిరంగంగా యుద్ధ జ్వాలలను వ్యాప్తిచేస్తుండగా సోవియట్ ప్రతినిధులు దురాక్రమణకు వ్యతిరేకిస్తూ బడుగు దేశాల స్వాతంత్ర్యాన్ని కాపాడుతూ, సుస్థిరశాంతిస్థాపనకు కృషిచేస్తున్నది

సైప్రస్‌పై విదేశీయులు సాయుధ దండయాత్రకు పాల్పడితే సైప్రస్ స్వాతంత్ర్య రక్షణకుతప్పక సహాయం చేస్తామని సోవియట్ స్పష్టంచేసింది

వియత్నాం కాంగోలలోఅమెరికా దురాక్రమణ చర్యలు ప్రపంచశాంతికి భంగకరమని హెచ్చరించింది

1954 లో ఇండోచైనా దేశాల స్వాతంత్ర్య, తటస్థ్యాలను కాపాడేందుకై జరిగిన జెనీవామహాసభకు సోవియట్ బ్రిటన్లు సహాధ్యక్షులు

కాగా జెనీవాఒప్పం దాలను నాటి నుండి నేటివరకూ అమెరికన్లు వారి కీలుబొమ్మలు నిత్యం ఉల్లంఘిస్తూనే ఉన్నారు

ఏ విదేశీ ప్రభుత్వాలు ఇండోచైనా రాజ్యాలను తమ సైనిక కేంద్రాలుగా చేసుకోరాదని అంతకు పూర్వం అక్కడ ఉన్న తమ సేనను ఉపసంహరించాలనీ జెనీవా ఒప్పందంలోని మొదటి షరతు

ఈ షరతును ఉల్లంఘించి దక్షిణ వియత్నాంను అమెరికా తన సైనిక స్థావరంగా చేసుకున్నది లావోస్‌లో జోక్యం కలిగించుకుంటున్నది కాంబోడియాపై విషపదార్థాలను వెదజల్లుతున్నది

ఈ ఘోరణినిఖండిస్తూ అమెరికన్ సామ్రాజ్యవాదుల దుశ్చర్యల ఫలితంగా ఆగ్నేయాసియా ప్రాంతంలో శాంతి స్థాపనకు 1954 ఒప్పందం ఏర్పరచిన పునాది శిథిలమైపోయిందని క్రుశ్చేవ్ స్పష్టం చేశారు

అదే సమయంలో సుస్థిర ప్రపంచ శాంతిస్థాపనకై క్రుశ్చేవ్ ఒక సూచన కూడా చేశారు

రాబోయే సంవత్సరాంతంలో [illegible] జరుపుతానే ఉన్నాయి

శిఖరాగ్రసభ జరపడానికి తాను సుముఖమేనని నిరాయుధీకరణ ఒప్పందం కుదిరినట్లయితే అందులో భాగంగా అంతర్జాతీయ పర్యవేక్షణకు సోవియట్ అంగీకరించగలదని కూడా సోవియట్ ప్రధాని స్పష్టంచేశారు

క్రుశ్చేవ్ సూచనలు ఎంతో ముఖ్యమైనవి ప్రపంచశాంతిపట్ల సోవియట్ శ్రద్ధాసక్తులకు అవి తార్కాణం

నిరాయుధీకరణపై 18 రాజ్యాల జెనీవా సభ రెండేళ్లుగా చర్చలు జరుపుతూనే ఉన్నది

అణ్వస్త్ర పాటవ పరీక్షల పాక్షిక నిషేధ ఒప్పందం అంతరిక్షంలో అణ్వాయుధాల ప్రవేశాన్ని నిషేధించే అంగీకారంవంటి కొన్నిగణనీయమైన చర్యలు ఈ పాటికే జరిగినా అతి ముఖ్యమైన నిరాయుధీకరణపైమాత్రం అమెరికా మొండివైఖరి ఫలితంగా నేటికీ ఒప్పందం కుదరలేదు

రష్యా అమెరికాలు తమ అణ్వాయుధ బలగాన్ని దాగా తగ్గించుకోవాలని పూర్తి నిరాయుధీకరణ ఒప్పందం జరిగేలోగా, అవసరమైతే కనీస అణ్వాయుధాలతో ఒక అణ్వాయుధ చత్రాన్ని ఏర్పరచుకోవచ్చునని సోవియట్ ప్రభుత్వం రెండేండ్లుగా ప్రతిపాదిస్తూంది

ఇందుకు అమెరికా అంగీకరించకపోగా నాటో కూటమిలోని సభ్య దేశాలన్నిటికి పశ్చిమజర్మనీతోసహా అణ్వాయుధాలను అందచేయాలనే దుష్ట పథకాన్ని చేపట్టింది

ఈ పథకమే నెగ్గినట్లయితే పశ్చిమ జర్మనీలో ఇప్పటికే ప్రబలంగా ఉన్న ఫాసిస్టు శక్తులు శాంతికి మరింత ప్రమాదకరంగా తయారై తీరుతాయి

ప్రపంచవ్యాప్తంగా అమెరికా పథకాలన్నిటిలోనూ ఒకేఒక దుష్టబుద్ధి ఉద్రిక్తతను యుద్ధజ్వాలలను సలుపుమూలలా రెచ్చగొట్టే దురాలోచన-స్పష్టంగా కనిపిస్తున్నది

ఇందుకు ప్రతిగా సోవియట్ యూనియన్ బడుగుదేశాల స్వాతంత్ర్యాన్ని విముక్తిదేశాల తటస్థ్యాన్ని బలపరుస్తూ సామ్రాజ్యవాద యుద్ధోన్మాద చర్యలను ఎదిరిస్తూ సుస్థిర ప్రపంచ శాంతిస్థాపనకు నిరంతరమూ కృషి చేస్తున్నది

క్రుశ్చేవ్ కాగా ప్రతిపాదనల్లోను ఇదే శాంతివాంఛ వ్యక్తమౌతున్నది

ప్రపంచశాంతిప్రియులందరూ అమెరికా యుద్ధోన్మాదచర్యలను ఖండించి సోవియట్ శాంతిచర్యలను బలపరచవలసి ఉంటుంది అట్టి క్రియాశీలమైన శాంతిస్థాపనా చర్యలద్వారానే అమెరికా యుద్ధోన్మాద పథకాలను ఓడించటం సాధ్యం

జాతీయ పార్శ్వ గ్రంథాలయాల ముద్రణాలయాలు

అభివృద్ధి చేయదలచామని ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు ఆగస్టు 16

పెరుగుతున్న అవసరాల దృష్ట్యా ప్రభుత్వాధీనంలోని పాఠ్యగ్రంథాల ముద్రణాలయాన్ని అభివృద్ధి చేయాలని రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ అన్నారు

విద్య అభివృద్ధి చెందటంతో ముఖ్యంగా విశ్వంధ్రప్రాథమిక విద్య ప్రవేశపెట్టిన తరువాత సంవత్సరం 1½ కోట్ల పాఠ్య గ్రంథాలను ప్రభుత్వ ముద్రణాలయం ముద్రించవలసి వచ్చిందన్నారు ఇందుకై ఇప్పటి నుండే సన్నాహాలు చేయాలన్నారు

ప్రభుత్వ ముద్రణాలయంలో యంత్ర సహాయంతో అక్షరాలు కూర్చే విభాగానికి ప్రింటింగ్ బ్లాకులను తయారుచేసే విభాగానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేస్తూ పైవిధంగా అన్నారు

పాఠ్యగ్రంథాలు సకాలంలో అందజేయబడలేదన్న ఆరోపణలను ప్రస్తావిస్తూ పాఠ్యగ్రంథాలను జాతీయం చేయటంలో ప్రధానోద్దేశ్యాలు గ్రంథాలను ఆకర్షణీయంగాను సకాలంలోనూ మంచి విలువగల పుస్తకాలను సరఫరా చేయటమేనని ముఖ్యమంత్రి అన్నారు.

పాఠ్యగ్రంథాల ముద్రణాలయానికి స్వయంపాలిత సంస్థను ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదనకు తాను వ్యతిరేకిని కానని అనన్నటికి అలాంటి సంస్థలు కాదలినన్నీ ఉన్నాయని తాను అభిప్రాయ పడుతున్నానని ఆయన అన్నాడు.

సమావేశానికి రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ యం. ఆర్ అప్పారావు అధ్యక్షత వహించారు బ్రిటన్ రష్యాలలో ప్రచురింపబడుతున్న పాఠ్య పుస్తకాలవలె ప్రభుత్వ ముద్రణాలయంలో ముద్రింపబడిన గ్రంథాలు బాగావున్నాయన్నారు

1958 లో ఈ ముద్రణాలయం ప్రారంభింపబడింది. ఇప్పటికి 1½ కోట్ల పాఠ్య గ్రంథాలను ముద్రించటంజరిగిందని 63-64లో 40 లక్షల గ్రంథాలు ముద్రింప బడ్డాయని ముద్రణాలయ డైరెక్టరు శ్రీయస్ నారాయణరావు సమావేశ ప్రారంభంలో చెప్పారు.

సకాలంలో పుస్తకాలను అందించేందుకై రాష్ట్రంలో నాలుగు ప్రాంతీయ కార్యాలయాలను ప్రారంభించాలని ఆలోచన ఉన్నట్లు విద్యా మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ ఎల్ ఎన్ గుప్తా చెప్పారు

పోల్టావ్‌లో పోలియో వ్యాధి

పోల్టావ్ ఆగస్టు 17

పోల్టావ్ పట్టణంలో 46 మంది పిల్లలకు [illegible] ప్రభుత్వ ఆసుపత్రిలో 30 [illegible] చికిత్స పొందుతున్నారు మిగతా 8 మంది వారి వారి నివాసాల్లో చికిత్సపొందుతున్నారు

గుప్త ధనం చిద్విలాసం

కుండేటి కొమ్మునైనా వెతికి పట్టుకోవటమన్నట్లు లెక్కల్లోకి రాని దొంగసొమ్ము ను పట్టుకోవటం కష్టమంటున్నారు ఇందుగల దందులేదని సందేహము వలదం టున్నారు సర్వాంతర్యామి లాగా మనచుట్టూ వ్యాపించే ఉండంటున్నారు కాని చేతి కందదంటున్నారు

తరతర మెరిసిపోతూ దుస్తుల్లోనూ దేవేంద్ర భవనాల్లాంటి భవనాల్లోనూ నడ మంత్రపు మిసిమేళం యువకులు క్లబ్బులూ హోటళ్లూ డాన్స్‌హాళ్లు మొదలయిన విలాస మందిరాలూ గుర్రపు పందాలూ మొదలయిన వాటిలో విరజిమ్ముతూన్న డబ్బులోనూ దీని ప్రతిరింబం కనబడుతూనే ఉంది పానశాలల్లో వ్యాపారం అంతకంతకు పెరిగిపోవడమూ రోజుకి కాయ సంపాదించేది వందరూపాయలు కిమ్మత్తుచేసే విదేశీ మారక ద్రవ్యమే అయి నప్పటికీ కొంతమంది వర్తక వ్రయములు ప్రతిరోజూ వందల కొలది డాలర్లనో పౌండ్లనో సునాయాసంగా ఖర్చుచేయగలగడంలోనూ తమ జీతాలసుబట్టిహుస్తే కలలోకూడా ఆలోచించాలని దిగిలుపడ్డ కొంతమంది ప్రభుత్వోద్యోగుల గృహాలను అంగీకరించడంలోనూ ఈ దొంగసొమ్ము విద్విలాసాలు కనబడుతూనేఉన్నాయి మనదేశ ఆర్థికవ్యవస్థపై దాని ఏలుబడికి ఇవన్నీ విదర్శనాలే అయినా అవి పట్టుబడటంలేదు

ఈ దొంగసొమ్ము ఉనికిని ఎవ్వరూ శంకించడంలేదు చుక్కలంటూ ఈనాడు ధరలు పెరిగిపోవడానికి ఈ దొంగసొమ్ము తలా మణియే చాలవరకు కారణమని చివరకీనాడు ప్రభుత్వంకూడా అంగీకరించక తప్పడంలేదు.

వాటి అవసరం ఏమీలేని బ్రహ్మాండమైన భవనాలను నిర్మించుకోవానికి అనవసరమైన గొప్ప విందులు చేయడానికి మాత్రమే కాకుండా ప్రజలనిత్యజీవితావసర వస్తువులను ముందుగానే చేజిక్కించుకొని తరుగు మాసాల్లో హెచ్చు ధరలకు అమ్ముకోవానికి రహస్యస్థలాల్లో దాచివేయడానికి కూడా ఈ దొంగ సొమ్మును ఉపయోగిస్తున్నారు

ఈ దొంగసొమ్ము దుర్వినియోగ అయితే అందరికీ ప్రస్ఫుటంగా తెలుస్తున్నాయి గాని అంతకుమించి ఇదమిదంగా ఏమీ తెలియడం లేదు. ఈ దొంగ సొమ్ము ఎంతఉన్నదీ రకరకాలయిన లెక్కలున్నాయి

ప్రారంభమయినవి

కొంతవెనక్కు వెళ్లిచూస్తే వాస్తవ స్వరూపాన్ని కొద్దిగా తెలుసుకోవచ్చు లెక్కల్లో కిరాని దొంగసొమ్ము అవతరించినది రెండవ ప్రపంచ యుద్ధం రోజుల్లో అనాడు 1941 లో బ్రిటన్ అమెరికా ప్రభుత్వాలు భారతదేశం నుండి చాల పెద్ద ఎత్తున సరకులను కొనవారంభించాయి యుద్ధావసరాలకు ఆ నాటి భారత [illegible] మూడువేలకోట్ల రూపాయిలు [illegible] [illegible] ఈ విధంగా 1941 చివరికల్లా అనాటి ధరల ప్రకారం మూడు వందలకోట్ల రూపాయిలు భారతీయ వర్తక వర్గాల చేతుల్లోకి వచ్చింది దానికి లెక్కలు లేవు

దేశ విభజన జరిగిన నాటికి ఇది కనీసం నాలుగు వందల కోట్ల రూపాయిలకు పెరిగి ఉంటుంది అందులో పాకిస్తాన్‌కు బదిలీ అవడం రూపంగానో పాకిస్తాన్‌లో నష్ట రూపంగానో ఒక యాభై కోట్లు పోయాయనుకున్నా 350 కోట్లు ఏ లెక్కల్లోకి రాని డబ్బు భారత దేశంలోని వ్యాపార వర్గాల చేతుల్లో అనాడు ఉండన్నమాట

తాగుడు లంచాలుదుర్వ్యసనాలు మొదలైన వాటిక్రింద ఇందులో పదోవంతు తగలేస్తున్నారనుకున్నా మిగిలిన దానిని పిసి దేనికో ఒకదానికి ఉపయోగించారన్నమాట.

ఇంతింతై .

లెక్కల్లోకి రానిసొమ్ముమీద వచ్చేలాభాలు ప్రకటించిన సొమ్ముమీద వచ్చేదాని కన్నా ఎంతో ఎక్కువ తక్కువ తక్కువగా లెక్కవేసినా ఈ దొంగసొమ్ముమీద 12 శాతం చొప్పున వడ్డీ సంపాదిస్తున్నారు ఈ విధంగా ఈ సొమ్ము పెరుగుతూ ఉంది

ఇంతే కాకుండా పరిశ్రమలద్వారానూ వర్తకం ద్వారానూ నిరంతర ప్రవాహంగా డబ్బు వచ్చి కలుస్తూనేఉంది. లెక్కల్లోకి రాకుండా కోట్లకొద్ది సొమ్ము తెప్పించుకు పోడానికి కారణసిద్ధాన్నీ చెబుతున్నాయి

పరిశ్రమలు, గనులు వర్తక రంగాలద్వారా ఏటా మూడువేల కోట్లు జాతీయాదాయానికిజమ అవుతున్నా అందులో కనీసం అందు శాతమయినా దొంగ సొమ్ము లోకి జమ అవుతుంది

పైన పేర్కొన్న రంగాలనుండి జాతీయ దాయానికి జమ అయిన సొమ్ము 1947 లో 15 వందల కోట్లనుండి 1963 కి మూడువేల కోట్లకు పెరిగింది అని లెక్కవేస్తే 1963 చివరినాటికి ఏ లెక్కలోకి రాని దొంగసొమ్ము నికరంగా 17 వందల కోట్లు అని తేలుతుంది దీనికి వగటు వడ్డీరేటు 12 శాతమన్న విషయం దృష్టిలో పెట్టుకుంటే దక్రవడ్డీ లెక్కను అది సునాయాసంగా అయిదువేలకోట్లకు పెరిగిపుంటుంది. ఇదంతా దలామణిలోలేదు

వివిధ రూపాలు

ఈ దొంగ సొమ్ము వివిధ రూపాలుధరించింది. ఈ అయిదేళ్ళలో దనికులు నిర్మించుతున్న గొప్పగొప్ప భవనాలు దిగుమతిచేసుకున్న కొన్ని రకాల యంత్రాల రూపాలో [illegible] ద్రవ్య రూపాల్లో నూ [illegible] ఇప్పు యంత్రాలు మొదలయిన స్థిరాస్తుల అసలు విలువకూ లెక్కల పుస్తకాల్లోచూపే విలువకూ ఏమీ పొంతేకుండదు ఇక వజ్రాలు బంగారం మొదలయినవి దాచుకోవానికి ఎక్కువ స్థలం అక్కరలేదు ఎప్పుడు కావాలంటే అప్పుడు వాటిని నగదుగా మార్చుకోవచ్చు

దొంగసొమ్ము పెట్టుబడి పెట్టేవారొక రంగం వినోదే యాజమాన్యం ఇబ్బందుల్లో ఉన్న స్నేహితులకు సర్దుబాటు చేసి వారిపేరున పరిశ్రమలనో వర్తకమో ప్రారంభించడం కనమేమీకాదు. లాభాల్లో కొంత అమిత్రుడికి వప్పజెప్పి మిగతాది అసలు పెట్టుబడిదారు దొంగసొమ్ము నిలవల్లో చేరుతుంది

పేరుకి చాల మర్యాదా అయిన వాణిజ్య సంస్థల్లాగానే కనబడుతున్నా నికానికి ఎంతో దగుల్బాజీగా వ్యవహరించే సంస్థల వ్యవహారాలద్వారానే లెక్కల్లోకిరాని దొంగ సొమ్ము ఎక్కువగా తయారవుతుంది ఇది ఈ దిగువ రూపాల్లో జరుగుతుంది

1 ఉత్పత్తి జరిగే కంపెనీల్లో అమ్మకాల కన్నింటికి రసీదులు వుంటకపోవడము కొన్ని రకాల సరకులను ఆకొంటు పుస్తకాల్లోకి ఎక్కించకుండా అమ్మడం కొన్ని ప్యాక్టరీలను నిజానికి పూర్తి ఉత్పాదకశక్తి మేరకు నడుపుతూనేవున్నా లెక్కల్లో మాత్రం తక్కువ స్థాయిలో పని చేస్తున్నట్లు చూపుతున్నారు

2 బూటుకు బర్కుబూ లేదా అయిన పానికన్నా చాల ఎక్కువ ఖర్చు లెక్కచూపి డబ్బు మిగల చేయడము.

3 రిజిస్టర్డ్ పరిశ్రమదారుడు మరి పరకును తాను ఉపయోగించకుండా అమ్ముకోవడము

4 నిర్మాణాలకూ మరమ్మత్తులు మొదలయినవాటికి దొంగ లెక్కలు చేసి డబ్బు బర్కు చూపి దాచివేయడం.

5 విందులు మొదలయిన వాటికొందా ప్రయాణ ఖర్చులకిందా ఎక్కువ బర్కు చూపడము

6 దిగుమతి లైసెన్సులను అమ్ముకోవడం ద్వారా సంపాదించిన సొమ్ము

7 ఎగుమతి సరుకులకు తక్కువ ధరా దిగుమతి సరకులకు ఎక్కువ ధరా లెక్క చూపడము

8 సరకుల దొంగరవాణా ద్వారా సంపాదన గత కొద్ది సంవత్సరాల్లో ఇదొక పెద్ద ఘోరావ్యాపారంగా మారిపోయింది

దొంగ లెక్కలు చూపడం అసహ్యమని ఒకనాడు వెనుకాడినవారు కూడా దొంగ సొమ్మును సంపాదించడం సర్వసాధారణం అయిపోవడమూ నక్రమ వ్యవహారంగా చెలామణీకావడమూచూచి తామూ రంగంలోకిదిగారు హర్షద్భుతు స్తంభింపజేసే శక్తి ప్రభుత్వాధికారులకు లంచాలిచ్చే శక్తి విదేశీ మారక ద్రవ్యాన్ని బంగారమూ వజ్రాలూ నిలవచేసుకొనే శక్తి అయాచితాదాయాలకు కలిగించడమే కాకుండా భారతపెట్టుబడిదారీ వ్యవస్థకు ఉన్న కొద్దిపాటి విలువను కూడా ఈ దొంగ సొమ్ము హరించి వేస్తూంది దొంగ సొమ్ము కుబేరులు, ఆర్థిక వ్యవస్థను కలుషితంచేయడమే కాకుండా దేశంలోని పేదప్రజలూ విజాయితీపరులూ తరతరాలుగా అమాయకులుగా పరిగణిస్తూ వచ్చిన విలువలూ సంప్రదాయాలకుకూడా కలుషితం చేస్తున్నారు ('లింక్'నుండి)

తిరువనంతపురంలో యన్. జి. ఓ. ల ప్రదర్శన

తిరువనంతపురం ఆగస్టు 16

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కిచ్చే వేతనాలు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కూడా యివ్వాలనీ పేకమిషన్ను వియమించాలనీ తాత్కాలికంగా కరువు భత్యాన్ని ముందు పెంచాలనీ డిమాండ్ చేస్తూ వేయి మందికి పైగా యన్ జి ఓ లు నేడు తిరువనంతపురం వీధులగుండా ప్రదర్శన జరిపారు

అధిక ధరలను అరికట్టాలని" మొక్కలయిన నినాదాలతో సాగిన ఈ ప్రదర్శనలో మహిళలు కూడా పాల్గొన్నారు

గత ఏప్రిలోనే యన్ జి వోలు తమ కోర్కెలను ప్రభుత్వం ముందుంచినా ఇంతవరకు ఎటువంటి పరిష్కారమూ ప్రభుత్వం కనుగొనలేదని ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ కె బాలప్పన్ పేర్కొ అన్నారు

రేపు 801 మంది యన్ జి వోలు ఊరేగింపుగా వెళ్ళి ప్రభుత్వానికి మెమోరాండం అందచేస్తారని ఆయన అన్నారు

భారత, పాకిస్తాన్ హోంమంత్రుల సభ

సెప్టెంబరు మధ్యవరకూ జరగదట

న్యూఢిల్లీ ఆగస్టు 15

సెప్టెంబరు మధ్యవరకు భారత పాక్ హోంమంత్రుల సమావేశం జరగక పోవచ్చునని విదేశాంగశాఖ ఉద్యోగి ఒకరు నేడిక్కడ అన్నారు

పాకిస్తాన్ హోంమంత్రి శ్రీ ఖాన్‌హనీఫుల్లా ఖాన్ అనారోగ్యం నుండి పూర్తిగా కోలుకొనే వరకూ సమావేశం వాయిదా వేయాలని పాకిస్తాన్ కోరుతున్నట్లు కరాచీలోని భారత హైకమీషనరు తెలియనరచారు.

అసలీ సమావేశం ఆగస్టు 20 న జరగవలసి వుంది కాని ఉభయదేశాల హోంమంత్రులకు వీడుందేటట్లు కొద్దిగా వాయిదా వేయవలసి వచ్చింది ఇరతలో పాక్ హోంమంత్రి జబ్బున పడ్డారు

కుటుంబ నియంత్రణ బోర్డు సమావేశం

న్యూఢిల్లీ ఆగస్టు 16

దేశంలో అమలు జరుగుతున్న కుటుంబ నియంత్రణ కార్యక్రమాలను గురించి సరిచి దడానికి కుటుంబ నియంత్రణ వ్యవహారాల కేంద్ర బోర్డు సమావేశం ఆగస్టు 25 నుండి బొంబాయిలో జరగబోతున్నది

గర్భస్రావానికి సంబంధించిన చట్టాలను సడలించే విషయమై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించుతారు

ఆసాయాలలో నిమిత్తం లేకుండా అందరికీ అందుబాటు సాధనాలను అమ్మటం చేయటం గురించి కూడా ఆలోచించుతారు

ఈ బోర్డు సమావేశానికి ఆరోగ్యశాఖ మంత్రులు నిపుణులు హాజరవుతారు కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి డాక్టర్ సుశీలానయ్యార్ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు

ప్రస్తుత జననాల సంఖ్యనుబట్టి వచ్చే 30 సంవత్సరాలలో దేశజనాభా రెట్టింపు కాకుండా నిరోధించేవిషయమై ప్రధానంగాచర్చలు జరుగుతాయి

జననాల సంఖ్యను 50 శాతానికి తగ్గిన దానికిగల మార్గాలను గురించి ఆలోచిస్తారు

సతాన నిరోధక ఆపరేషన్లు అన్నివర్గాల వారికి అందుబాటులోకి తేవడానికి తీసుకోవలసిన చర్యలను ఆలోచించుతారు

సంతాన నిరోధక ఆపరేషన్లకు ఎక్కువ మందిని ప్రోత్సహించి తీసుకురావడానికి వీలుగా వాలంటీర్లకు కొంత కమిషన్ ఇచ్చే విషయాన్ని గురించి కూడా ఆలోచించుతారు

గర్భస్రావ నిరోధక చట్టాలను సడలించాలని పంజాబ్ రెడ్‌క్రాస్ సొసైటీ కోరింది. ముగ్గురు అంతకంటె ఎక్కువమంది పిల్లలున్న తల్లులు గర్భస్రావం చేయించుకోవడానికి అనుమతించాలనీ ఆ సొసైటీ సూచించింది

కుటుంబ నియంత్రణ ఎక్కువకాలంగా విరివిగా సహాయ చేయాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలు కోరాయి

కొత్త చిట్కా

నల్లుపుకంటే ఎక్కువ సంతానం కలిగిన ఉద్యోగులయిన తల్లులకు ప్రసూతి సౌకర్యాలు తగ్గించే విషయమైకూడా బోర్డు చర్చి చుతుంది తిరువనంతపురంలో గత ఏప్రిలోనే జరిగిన ప్రాంతీయ ఆరోగ్యశాఖ మంత్రుల సమావేశం ఈ సూచన చేసింది అయితే ఈ సూచనపట్ల కేంద్రం సుముఖంగా లేదు

ముగ్గురి పిల్లల వరకే ప్రసూతి సౌకర్యాలు ఇవ్వే విషయమై కేంద్ర ఆరోగ్యశాఖ కార్మిక శాఖతో సంప్రతించింది

ముగురికంటే ఎక్కువ సంతానం కలిగిన పారిశ్రామిక కోట కార్మికులయిన మహిళలకు ప్రసూతి సౌకర్యాలు లేకుండా చేయడానికి వీలులేదని కేంద్ర కార్మికశాఖ స్పష్టంచేసింది కోటలలో పనిచేసే కార్మికస్త్రీలకు సంతానం ఎక్కువ కలుగుతున్నా ప్రభుత్వం మేనేజ్‌మెంటు కలుగచేసే కొద్దిపాటి ప్రసూతి సౌకర్యాలవల్ల కాదనికార్మికశాఖ పేర్కొన్నది ప్రసూతిసౌకర్యాలను నిలోధించడం ద్వారా గాక వేరే మార్గాల ద్వారా కుటుంబ నియంత్రణను ప్రోత్సహించ వచ్చని సూచి దింది

సంతాన నిరోధక ఆపరేషను చేయించుకునే పురుషులయిన పారిశ్రామిక కార్మికులకు జీతంపై 6 రోజులు సెలవు యివ్వడానికి అంగీకరించమని పారిశ్రామిక యజమానులకోరింది

వియత్నాంపై అమెరికన్ దాడి: భారతప్రభుత్వ తటపటాయింపు

గత వారం ఉత్తర వియత్నాం మీద అమెరికా దాడి జరిపి అగ్నేయాసియాలో యుద్ధ జ్వాలలను రేపుతూంటే భారత ప్రభుత్వం ఓమారు ఉలికిపడి లేచింది అయితే ఇంతకాలం అంతర్జాతీయ ఘర్షణలలో పక్కపక్కనే వుండి జోగుతూ వుండిందేమో తెలివి వచ్చినా ఆ దీర్ఘకాలపు నిద్రమత్తునుంచి పూర్తిగా బయటపడినే లేకపోయింది

వియత్నాంలో వియమించబడిన అంతర్జాతీయ కంట్రోల్‌కమిషన్‌కు అధ్యక్షత్వ భారత దేశానికి అమెరికా ఉత్తరవియత్నాంలోకి యుద్ధాన్ని వ్యాపింపచేయ ప్రయత్నించినప్పుడు భారతదేశం అతన హోదాతోవ్యవహరించవలసింది పోయి వ్యవహారాలు ఆపే తక్కువదికతయన్నట్లు కూర్చుంది.

పరిణామంగా రాజకీయ వర్గాలలో ఒక అభిప్రాయం ఏర్పడింది ఈ పూర్వరణలో కలిగించుకోవడం ఇష్ట లేకపోవడమేకాదు అమెరికా అంతర్జాతీయ ఆరంగం సంపూర్ణంగా తెల్పుగొరుతున్నా దానిని ఏమనడానికీ భారతదేశం ఇష్టపడటంలేదనే భావం కలిగించింది

అందుచేతనే వియత్నాం మీద అమెరికా బాంబులు వేయడం యెడ ఎంతో ఆసక్తి ప్రకటించిన మొదటి దేశం భారతదేశమే అయినా (ఈ విషయాన్ని కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులపట్ల విదేశాంగశాఖ మంత్రి [illegible] శ్రీ స్వరణ్‌సింగ్ ప్రత్యేకంగా పేర్కొన్నారు) దానికంత ప్రాముఖ్యం ఎవ్వరూ ఇవ్వలేదు మందివిని చేరాలకొన్నాడు పరే విదేశ వ్యవహారాలకు [illegible] ఇవ్వటాయింపు పూర్తిగా వదిలివేయడం అంది [illegible] ఆశ్చర్యపరిచింది

అధికారవర్గం అలసత్వం

దీనికి కారణాలు అనేకమంది అనేక విధాలుగా చెప్పవచ్చు కాని ప్రధాని నెహ్రూ వున్నప్పుడూ విదేశాంగశాఖ హెచ్చరికతో వుండడం లేదనేది అందరూ అంగీకరిస్తున్నారు ఈ ప్రభుత్వ శాఖ చురుకుగా కదలడం లేదు దిన సరిపనులు చేసుకుపోతున్నారు. అధికార్లకు అలవాటుగా వుండే మందకొడి తనమే అక్కడాచిత్యకృత్యంగా వుంది మన విదేశాంగ శాఖ చురుకుగా కదలి సత్వరితాల నివ్వాలంటే శ్రీ స్వరణ్ సింగ్ దానిని అధికార వర్గం చేతులనుంచి తప్పించడం అవసరమని పరిశీలకుల అభిప్రాయం

విదేశ వ్యవహారాల శాఖలో ఎంతటి అనుమానాలూ అనిశ్చితత్వం ఉంటే ఒక్క పుదూహరణనుబట్టి గ్రహించవచ్చు ఉత్తర వియత్నాంపై అమెరికావాదులు దానివలన కలుగగల దుష్పరిణామాలేమో తన ఆదుర్దాను అమెరికా ప్రభుత్వానికి ఇక్కడున్న రాయబారి ద్వారా తెలియజరచినా అమెరికా అధ్యక్షుని తాముల అనే విషయాలతో మామూలుగా వ్రాయవలసిన నమస్కారాన్ని అగస్టు 11 వరకు భారత ప్రభుత్వం జాప్యంచేయడం ఆ సమాధానాన్ని తయారుచేయడంలో మంత్రి కొన్ని చిక్కులకు లోనయ్యారనికూడా తెలుస్తూంది

పట్టి దందరగోళం

ఆగ్

కార్మిక రంగం

ఆఫ్రికా విముక్తికి వెలుగుబాట

బొమాకో అఖిల ఆఫ్రికా ట్రేడ్ యూనియన్ మహాసభ ప్రణాళిక

జూన్ 10వ తేదీనుంచి 14వ తేదీ వరకు బొమాకోలో జరిగిన అఖిలాఫ్రికా ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ మహాసభలో 35 దేశాలకు చెందిన 39 ట్రేడ్‌యూనియన్ సంస్థలు పాల్గొన్నాయి కార్మికవర్గ అంతర్జాతీయత కొరకు శాంతి ప్రపంచ ప్రజలందరి మధ్య స్నేహం అనే ఉన్నత లక్ష్యాల సాధనలో ఆఫ్రికా కార్మికవర్గ పాత్ర వాకి ఉద్బోధం కావాలనేది ఈ మహాసభ లక్ష్యం

ఆఫ్రికా కార్మికవర్గ చరిత్రలో ఈ మహాసభకు విశిష్టస్థానం వుంది.

మహాసభ ఆమోదించిన విధాన ప్రకటన మహాసభ ముగింపు సందర్భంలో ఆమోదించిన సాధారణ తీర్మానంలో కొన్ని ముఖ్యభాగాలను చూస్తే ఆఫ్రికాకార్మికవర్గ పురోగమన ధోరణి ఎలావుందో మనకు తెలుస్తుంది ఈ దృష్టితోనే అందులోని కొన్ని భాగాలను ఈ దిగువ ఇస్తున్నాము

అఖిలాఫ్రికా ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ ఆమోదించిన విధాన ప్రకటనలో యిలా వుంది :

మనదేశాల అభివృద్ధి ప్రపంచశాంతి అణు ఆయుధాల నిషేధం ధ్వంసం అనేలక్ష్యంతో విడిదీయరాని సంబంధం కలిగివున్నది

ప్రపంచ జనాభాలో నాల్గింట మూడువంతులు పేదరికంలో ఒకప్రక్క బాధపడుతూంటే ఐదుగుదేశాలను ప్రపంచ రాజకీయాలనే చదరంగంలో పావులుగా వాడటానికి అణు ఆయుధాలను పెద్దయెత్తున నిల్వచేయడానికి కొన్ని అగ్రరాజ్యాలు పూనుకోవటం విచారకరం. అణు ఆయుధాలను విపరీతంగా నిల్వచేసుకోవటం ప్రపంచ శాంతికి దోహదం కాకూడదని మహాసభ గట్టిగా విశ్వసిస్తున్నది. ఐదుగుదేశాలకు ప్రపంచ రాజకీయాలలో తగిన స్థానం ప్రతిపత్తి యివ్వటం ద్వారానే ప్రపంచ సమస్యలు పరిష్కారం అవుతాయి

శాంతి స్వాతంత్ర్యాలను మేము కోరుతున్నాం అందువల్లనే మా స్వాతంత్ర్యానికి భంగ కలిగించే ఏ విదేశీ దోపిడీనైనా అరికట్టగలిగేటట్లు మా స్వాతంత్ర్యం సుస్థిరంగా వుండాలంటే అందుకు కొన్ని ప్రాతిపదికలు అవసరం

అందువల్ల యావత్తు ఆఫ్రికా విముక్తి ఆఫ్రికా కార్మికవర్గ విముక్తి పూర్తయ్యే వరకు అఖిలాఫ్రికా ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ తెండానీడన మేము విరంతరం, అవిరామంగా పోరాడతామని ప్రపంచ కార్మికవర్గానికి హామీ యిస్తున్నాం-శపథం చేస్తున్నాం మేము నిర్దేశించుకున్న పవిత్ర లక్ష్యం సాధించే తరుణం ఎప్పుడొస్తుందోమని సోదర ప్రపంచ కార్మికులందరికీ మరోసారి హామీ యిస్తున్నాం

మహాసభ సాధారణ తీర్మానంలో యిలా వుంది

సామ్రాజ్యవాదానికి వలస విధానానికి మౌస్వామ్య విధానానికి అభివృద్ధి నిరోధక విధానానికి వ్యతిరేకంగా జాతీయస్వాతంత్ర్యం ప్రజాస్వామ్యం ఆర్థిక సాంఘిక అభివృద్ధికోసం ఆఫ్రికా కార్మికవర్గం జరిపే పోరాటం విజయవంతం కావాలంటే ఐక్యత ప్రధానావశ్యకత అని అఖిలాఫ్రికా ట్రేడ్‌యూనియన్ రెండవ మహాసభ నొక్కిచెప్పింది

ఆఫ్రికా కార్మికవర్గం సాధారణ ప్రజానీకం విముక్తికి జాతీయ స్వాతంత్ర్యం ప్రజారాజ్యం ఆర్థిక సాంఘికాభివృద్ధి అనే ఉన్నత లక్ష్యాల సాధనకు జరుగుతున్న జరిగిన పోరాటంలో అనుభవాలు బానిస వీడలకు మహాసభ తన శ్రద్ధాంజలి ఘటిస్తోంది.

విదేశీ దోపిడీదార్ల ప్రయోజనాలను రక్షించే అభివృద్ధి నిరోధక ప్రభుత్వాల నన్నిటినీ ఈ మహాసభ తీవ్రంగా ఖండిస్తున్నది కార్మికవర్గ ప్రయోజనాలను హక్కులను హరించే ప్రజాస్వామ్య వ్యతిరేకదర్యలను నిరసిస్తోంది

వలస విధానానికి జాతి వివక్షతకు వ్యతిరేకంగా స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకోసం పోరాడే ట్రేడ్‌యూనియన్ సంస్థలపట్ల మహాసభ తన హృదయ పూర్వక సంఘీభావాన్ని వ్యక్తం చేస్తోంది

కార్మికుల్ని యితోధికంగా సమీకరించి జాతీయ విముక్తికి వారికా విప్లవాత్మకంగా పోరాడేటందుకు కార్మిక - కర్షక ఐక్యతా ప్రాతిపదికకై ప్రజా ఉద్యమాలన్నింటికీ అగ్రగామిగా నిలచేటైతన్యాన్ని కార్మికవర్గానికి కలించేందుకు ఈ మహాసభ ప్రతిపాదిస్తున్నది

నవీన వలస పెత్తనంక్రింద అభివృద్ధి నిరోధకుల పెత్తనంక్రింద వున్న దేశాలలోని కార్మికసంస్థలు సాగించబోయే పోరాటాలను బలపరుస్తున్నది

ఈ దేశాలలోని భూస్వామ్య నవీన వలస వాదుల కుట్రలను జోక్యాన్ని గట్టిగా ఎదిరించి విలబడటం కార్మికవర్గ ఐక్యతకు ప్రాతిపదిక ఆర్థిక దోపిడీకివ్యతిరేకంగా సర్వశక్తుల్నీ కేంద్రీకరించి పోరాడాలి ఆర్థికదోపిడీకి వ్యతిరేకంగా విస్తృత ప్రాతిపదికపై దేశభక్తియుత ప్రజాస్వామిక శక్తులన్నింటినీ కార్మికవర్గం సమీకరించాలి

ఆర్థిక స్వాతంత్ర్యం అనే నినాదాన్ని ముందుకు తీసుకోవడానికీ, విస్తారంగా ప్రజాసామాన్యాన్ని సమీకరించడానికీ ఈ దీర్ఘ లక్ష్యాలతో ముందుకు సాగాలని రెండవ మహాసభ సూచించింది.

1 పూర్వపు వలసవాదులు

2 విదేశీ సంస్థలకు వ్యక్తులకు చెందిన వనరులను పరిశ్రమలను జాతీయం

3 జాతీయ పరిశ్రమల అభివృద్ధి

4 ఎదేశ వ్యాపారంపై ప్రభుత్వ కంట్రోలు

5 ఒకరి ఆంతరంగ వ్యవహారాలలో మరొకరు కలించుకోని ప్రాతిపదికపై అన్ని దేశాలతో సహకారం

6 పుత్రులకు అవసరాలకు అనుగుణంగా మార్పుటం, క్రొత్త వంటలను ప్రవేశపెట్టడం

7 వలసవాదులతో విమిత్రం లేకుండా ఆఫ్రికా కామన్ మార్కెట్టును ఏర్పరచుకోవటం

సాంఘిక రంగంలో ఈ దిగువ లక్ష్యాలతో పోరాటం ముందుకు సాగాలని రెండవ మహాసభ నిర్దేశించింది.

1 పని హక్కును గుర్తించడం ఉద్యోగ భద్రత

2 సమష్టి ఒప్పందాలు చేసుకోవటం.

3 కార్మికుల సాంకేతిక శిక్షణకు పెద్ద ఎత్తున పథకాలు రూపొందించడం

4 సాంఘిక భద్రతా పథకాల యేర్పాటు

ఫెడరేషన్ ప్రణాళిక

అఖిలాఫ్రికా ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ కార్మికులందరితోను ప్రపంచ కార్మిక సంఘాలన్నింటితోనూ సరిసమాన ప్రాతిపదికపై స్నేహపూర్వక బంధాలను కలిగివుంటుంది ఆఫ్రికా స్థాయిలోనే పోరాట అనే పేరుతో మిగతా ప్రపంచ కార్మికవర్గంతో విడివడి పోవటం పూర్తిగా ఒంటెత్తు పోకడగా భావిస్తున్నది

మన పోరాటం ప్రపంచ ప్రజా స్వామిక శక్తులన్నీ జరిపే పోరాటంలో భాగమే

దోపిడీ వర్గాల దోపిడీకి పీడకులు పీడనకు అవధులు లేనట్టే జాతి మత లింగవిభేదాలతో నిమిత్తం లేకుండా ప్రపంచ కార్మికులందరి లక్ష్యాలే మన లక్ష్యాలుగా వున్నాయి.

ఇకముందు ఆఫ్రికా ట్రేడ్ యూనియన్ల పాత్ర ప్రధానంగా ఆర్థిక రంగానికే సంబంధించి వుంటుంది అందువల్ల అవసరాలకు అనుగుణంగా మనం కార్మికవర్గాన్ని సన్నద్ధ చేయాలి ఆర్థిక దోపిడీ నిర్మూలనకు పారిశ్రామికీకరణకు. వ్యవసాయ సంస్కరణలకు కార్మికవర్గం ముందుండి పోరాడాలి

ఒక్క పోరాటమే గాక ఏ పద్ధతిలో మన పారిశ్రామిక పథకాలు, సంస్కరణలు వుంటే ఆఫ్రికా ప్రజలకు త్వరలో సుఖ సౌఖ్యాలు లభ్యమవుతాయో పరిశీలించి సహకరించాలి

కార్మిక ఉద్యమానికివుండు కీలక మయిన ప్రధాన బాధ్యతలున్నాయి అన్ని స్థాయిలలో ఐక్యతను సాధించడం అందులో మొట్టమొదటి బాధ్యత

రహస్య బ్యాలెట్ చే యూనియన్ల గుర్తింపు

అవసరమని ప్రముఖ పారిశ్రామికవేత్త అభిప్రాయం

మన పారిశ్రామిక రంగంలో యూనియన్ల ప్రాతినిధ్య హోదా గుర్తింపుకు ఒక దారితెన్నూ అంటూలేని దుస్థితి యేర్పడి వుంది ఆరడొరగా వున్న పారిశ్రామిక క్రమశిక్షణా నిబంధనావళి (కోడ్ ఆఫ్ డిసిప్లిన్) సైతం పేనేజిమెంట్లు పాటించడం లేదు ఐఎన్‌టియుసి పట్ల ప్రభుత్వం సర్వత్రా పక్షపాతం చూపుతూ వుంది ఈ అరాచక స్థితి పారిశ్రామిక సంబంధాలను తీవ్రమైన అధోగతిని దిగజార్చుతున్నది భోపాల్ భారీ విద్యుచ్ఛక్తి కర్మాగారంలో యిటీవల యీ సమస్యపైనే పెద్ద సమ్మె జరిగింది అన్ని పరిశ్రమల్లోనూ యింకుమించుగా యిదే పరిస్థితి అయినా రహస్య బ్యాలెట్ ద్వారా యూనియన్ల ప్రతిపత్తిని నిర్ధారణ చేయాలని కార్మికోద్యమం చేస్తున్న ప్రతిపాదనను ప్రభుత్వం పెడచెవిని పెడుతోంది

పరిశ్రమల నిర్వహణ ఉమ్మడి సంప్రతింపులు అనే విషయంపై యిటీవల ఢిల్లీలో జరిగిన ఒక గోష్ఠిలో డా॥ జి ఎ సిన్హా ప్రవేశపెట్టిన పత్రంలోని కొన్ని భాగాలను సంక్షిప్తంగా యీ క్రింద యిస్తున్నాం

పారిశ్రామికసంబంధాలలో ఉమ్మడిసంప్రతింపుల సూత్రాన్ని ఆమోదించి అమలు జరుపుతున్న దేశాలలో అయా పరిశ్రమలలో పనిచేసే కార్మికుల తరపున యీ సంప్రతింపుల్లో పాల్గొనడానికిగానీ ఒప్పందాలు కుదుర్చుకోవడానికిగానీ ఎవరు అర్హులో సమస్య ప్రధానమైది ఈ ప్రతిపత్తిని ఆమోదించడం యూనియన్ గుర్తింపుతో ప్రారంభమౌతుంది

కంపెనీ యూనియన్‌లు

పూర్వం యజమానులు కార్మిక సంఘాలను గుర్తించడానికే ఇష్టపడేవారేకాదు కార్మికులు తమకు నిజంగా ప్రాతినిధ్యం వహించే యూనియన్‌ను వారి చేత గుర్తింపచేసుకోడానికి గట్టిగా పోరాడాల్సి వచ్చేది కార్మికులకు వాస్తవంగా ప్రాతినిధ్యం వహించే బలమైన యూనియన్ల గుర్తింపును దాట వేసేటందుకు వారు తమ చెప్పుచేతల్లోవుండే ఇండిపెండెంట్ సంఘాలను ప్రోత్సహించడమో లేదా కంపెనీ యూనియన్లను యేర్పాటు చేయడమో జరుగుతుండేది ఈ నాటికీ యిది పరోక్షంగా సాగుతూనే వుంది

విదేశాల అనుభవం

కార్మికులకు యిష్టమైన యూనియన్‌లకే గుర్తింపు లభించ జేసేటందుకు అమెరికాలో కార్మిక సంబంధాల జాతీయ చట్టం 1935 లో యేర్పాటయింది కార్మిక సంఘాలు యజమానులు విధిగా గుర్తించాలని యీ చట్టం శాసించింది యూనియన్‌ల యేర్పాటులో వాటి నిర్వహణలో యజమానులు జోక్యం కల్గించుకోకుండా నివారించేటందుకు ఆ చట్టంలో యజమానులు పాటించాల్సిన కొన్ని నియమాలనుకూడా పొందుపరచడం జరిగింది బ్రిటన్‌లో యూనియన్‌ల గుర్తింపు ఆ విధంగా చట్టబద్ధం చేయడం జరగలేదు అక్కడ యి కా స్వచ్ఛందంగానే ఆ గుర్తింపు జరుగుతూవుంది

మన దేశంలో

యూనియన్‌లను యజమానులచేత విధిగా ఒప్పించేందుకు 1926 ట్రేడ్‌యూనియన్ చట్టంలో ఒక సవరణ చేశారు అయితే ఆ కార్మిక సంఘాలూ ఏదో లోపాయికారీ సవరణ అమల్లోకి రాకు దానే నిల్చిపోయింది

యూనియన్‌ల గుర్తింపు కార్మిక సంబంధాల రంగంలో అనేకవివాదాలకు దారితీస్తున్న దృష్ట్యా 1958 లో జరిగిన త్రైపాక్షిక కార్మిక మహాసభ పారిశ్రామిక క్రమశిక్షణా నిబంధనావళి ని ఆమోదించింది ఈ నియమావళి క్రింద కార్మికులకు ప్రాతినిధ్యం వహించే యూనియన్‌లనుయజమానులుగుర్తించితీరాలనే నైతికకట్టుబాటు నేర్పాటు చేసింది

ఉల్లంఘన

ఈ నియమావళిని బొత్తిగా పాటించడం జరగలేదని యజమానుల ప్రతినిధులు కార్మిక సంఘాల ప్రతినిధులూ పరస్పరారోపణలు చేసుకుంటున్నారు

ఈనియమ నిబంధనలకు ఆమోదించిన కేంద్ర కార్మికసంస్థలు గూడా దీనిని సమగ్రమైనదిగా ఏనాడూ భావించలేదని చెబుతున్నవి కాగా యూనియన్‌ల గుర్తింపుకు ఒక స్థిర పరిష్కారం వెతకాలి

ఇటీవల కార్మిక సంఘాలను గుర్తించి తీరాలనే గుర్తింపు యజమానుల్లో సర్వత్రా కలుగుతూ వస్తోంది అయితే యూనియన్లు బహుళ సంఖ్యలో వుండటంవల్ల వారు తమ కిష్టంవచ్చిన సంఘాన్నే గుర్తిస్తున్నారు కార్మికులు తమ కిష్టం వచ్చిన సంఘంలో చేరడానికిగానీ తద్వారానే తమ సమస్యలు పరిష్కరించుకోడానికిగానీ వీలుకలగలేదు

కార్మికుల హక్కుల రక్షణ

కార్మికులకు తమకు సమ్మతమైన యూనియన్ ద్వారానే తమసమస్యలను పరిష్కరించుకొనే హక్కు వుండాలి ఈనాడు అయా పరిశ్రమలలోవున్న ఎదో ఒక యూనియన్ కు మాత్రమే యజమానులు గుర్తింపునిస్తున్నారు తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ నగర్ వంటి పెద్ద పరిశ్రమల్లో ఇదే జరుగుతూవుంది

ఒక్కఆర్మిండ్ పరిశ్రమలో మాత్రమే యజమానులు ఐదు యూనియన్లతో ఉమ్మడిగా ఒప్పందం చేసుకున్నారు వాటి ఐదింటికీ గుర్తింపు ఇచ్చారు ఈ విషయం అ అయిదు సంఘాలూ ఏదో లోపాయికారీ సర్దుబాటు చేసుకున్నవి

కన్సీలియేషన్ ఒప్పందాలు

పైలాంటి ద్విపక్ష ఒప్పందాల సందర్భంలో గాక కార్మికులకు అధికారులసమక్షంలోకుదిరే ఒప్పందాలలో యీ గుర్తింపు అధికారాన్ని కన్సీలియేషన్ అధికారుల్లో లేదా పరిశ్రమ యజమానికో దత్తం చేయడం భావ్యమని పించుకోదు ఇలాంటి అక్రమ యేర్పాటు పరిశ్రమకు గూడా కొత్తగా ప్రమోదకారి కానేరదు

పరిష్కారం

కాబట్టి యూనియన్‌ల ప్రాతినిధ్య ప్రతిపత్తి సమస్య పరిష్కారం కావాలి

1948 బొంబాయి పారిశ్రామిక సంబంధాలబిల్లు 1947 ట్రేడ్‌యూనియన్‌చట్టం నవరణ అతరువరి వచ్చిన క్రమశిక్షణా నిబంధనావళి యీ చికాకును పరిష్కరించలేకపోయినవి

కన్సీలియేషన్ సంప్రతింపుల్లో పాల్గొని ఒప్పందంపై సంతకం చేసిన యూనియన్‌కే ప్రాతినిధ్య ప్రతిపత్తి మేరకుడుతు ది ఆ యూనియన్ కాని కుల్లో చాలా కొద్ది మందికి మాత్రమే ప్రాతినిధ్యం వహించే సంస్థ అయినప్పటికీ దానికి హక్కు యేర్పడుతుంది

'ప్రాతినిధ్య ప్రతిపత్తి'

బొంబాయి రాష్ట్రంక్రింద అర్హత ప్రాప్త మిక యూనియన్ అనేంద గా అయా సంఘాలను వర్గీకరించడం జరిగింది. కనీస సభ్యత్వం ప్రాతిపదికపై యీ వర్గీకరణ జరిగింది

బొంబాయి పారిశ్రామిక వివాదాల చట్టంలోనూ క్రమశిక్షణా నిబంధనావళి క్రింద గూడా ఈ ప్రాతినిధ్య ప్రతిపత్తి పొందాలంటే ఒక్కొక్క ఫ్యాక్టరీ ప్రాతిపదికపైనైతే 15 శాతం మొత్తంపరిశ్రమ వ్యాప్తగానైతే 25 శాతం సభ్యత్వం వుండితీరాలని నిర్దేశించబడింది మన దేశంలోని కార్మికోద్యమం యూనియన్ చైతన్య స్థాయి దృష్ట్యా తక్కువపరిమితి పెట్టారు ఈనాడున్న స్థితిగతుల్లో ఏ ఒక కార్మిక సంఘం కూడా పరిశ్రమమొత్తంలో మెజారిటీ సభ్యత్వం సమకూర్చుటలో గరిష్ఠ స్థితిలో లేదు

సభ్యత్వం గీటురాయి

మనదేశంలో యూనియన్ సభ్యత్వ వాటి అవాయ వ్యయపు లెక్కలు గూడా చాలా అస్తవ్యస్తవ్యంగానూ అనుమానాస్పదంగానూ వుంటున్నవి తమ సభ్యత్వాన్ని పెంచి చూపుకోవాలని అనేక సంఘాలు తాపత్రయపడుతున్నవి అయితే యూనియన్లను తప్పుపట్టాలనే దృష్టిలో నేనీమాట చెప్పడం లేదు ప్రాతినిధ్య ప్రతిపత్తిని నిర్ధారణ జేయడానికి సభ్యత్వం సంఖ్యలను పరిశీలించడం మాత్రమే పరిష్కారమే నా భావం

ఐయన్‌టియుసి ఏఐటియుసి హెచ్ యం యస్ యు టి సభ్యత్వాలను అంతర్జాతీయ కార్మికసభ వంటి సంస్థకు ప్రతినిధులను ఎన్నుకునే సందర్భంలో ప్రాతిపదికగా తీసుకోవచ్చు

యూనిటీ ఫ్రంట్ స్థాయిలో యిచ్చే ప్రాతిపదికను తీసుకోవడం సబబుగా వుండదు

ఉమ్మడి ఒప్పందాలు ఆ ఒప్పందాలపై సంతకం చేసే యూనియన్ ఎటువంటివైన వని వారికి కాని వారికిగూడా వర్తించేవే అలాంటప్పుడు ఆ ఒప్పందాలను దుర్వినియోగపరచుకోవడానికి తమ యిష్టం వచ్చిన యూనియన్‌ను స్థాపించుకోవడం సదే తరకార్మికుల మాటకూడా చెల్లుబడి అయే అవకాశం వుంది తీరాలి భారతదేశంలోని పరిస్థితిదృష్ట్యా యీనాటికీ కార్మికులు పెద్దఖాం యూనియన్‌లకు బైనే వున్నారు ఇందుకు అనేక కారణాలు లుండవచ్చు

ఈపరిస్థితి అంతటిదృష్ట్యా ఉమ్మడి ఒప్పందాల విషయంలోనూ యూనియన్ల ప్రాతినిధ్య ప్రతిపత్తిని నిర్ణయించే విషయంలోనూ యూనియన్లలో సభ్యులుగా కార్మికుల అభీష్టాలను కూడా మన్నించి తీరాలి

ఈ దృష్ట్యా ప్రాతినిధ్య ప్రతిపత్తి ఏ యూనియన్‌ను వుండాలనే విషయం నిర్ధారణ కార్మికులందరి రహస్య బ్యాలట్ ద్వారానే యేర్పాటు జరగాలని సూచిస్తున్నాను

('ఇండస్ట్రియల్ రిలేషన్స్ పౌరాణ్యంతోపరలు)

మార్స్ అండ్ మూవీస్ 'అప్నే హుయే పరాయే' లో మనోజ్‌కుమార్ మాలాసిన్హా

అప్నే హుయే పరాయే

శ్రీ అజిత్ చక్రవర్తి తానే దర్శకుడుగా మార్స్ అండ్ మూవీస్ పేరిట నిర్మించిన 'అప్నే హుయే పరాయే' లో నాయిక మాలా సిన్హా నటన శంకర్ జైకిషన్‌ల సంగీతం రెండూ ప్రధానంగా వున్నాయి

ప్రారంభ లో ఇద్దరమ్మాయిల మధ్య ఒక అబ్బాయిని గురించినదిగా కథ మొదలయినా లత మరణం దగ్గరనుండీ విషాదం వైపు భారంగా మలుపు తిరిగి ఆ తర్వాత అసలు నాయికా నాయకులు ఒక్కటి కావడంతో హుషారుగానే కథ ముగుస్తుంది.

రోజాదేవి అనే ధనవంతురాలికి లత (శశికళ) రేఖ (మాలాసిన్హా) అనే యిద్దరు కుమార్తెలు ఇద్దరూ లత అనాథబాలిక ఇద్దరినీ కూడ రోజాదేవి విడ్డలుగానే పెంచింది

డాక్టరు శంకర్ (మనోజ్‌కుమార్) రేఖ ప్రేమించుకొన్నారు కాని డాక్టరును తాను వివాహమాడాలని లత ప్రయత్నించి సఫలమైంది రోజాదేవి ప్రయత్నం రేఖ త్యాగంతో లత - శంకర్ వివాహం అయింది

లతకు చిన్నప్పటినుండి గడుసుతనం గయ్యాళితనం నేర్పుతూన్న రాంప్యారీ అనే పనిమనిషి రేఖపై విషప్రయోగం చేస్తుంది కాని పొరబాటున అది గురిపెట్టి లత ప్రాణాంతే మోసం తెచ్చింది

కాని ఆఖరున ఒక హఠాత్సంఘటనతో రాంప్యారీ నిజం చెప్పి కన్ను మూయడంతో రేఖపై ఆరోపణ నుండిన హత్యానేరం తొలగిపోతుంది రేఖా శంకర్‌లు ఒకటౌతారు

డిపెన్సు వకీలుగా లలితాపవార్ అఖరులో నటించింది

పాటలన్నీ గ్రామ్యంగా వున్నాయి ముఖ్యంగా అప్నేహుయే పరాయే దువ్వేకిగిర్‌హో పాటలు ఆ సందర్భంలోని నటన బాగుంది.

అహా సుందర్ పాత్రి ప్రతాప్‌సింగ్ నైన పద్మ మొదలగు వారు నటించారు

ఈ చిత్రాన్ని పూర్ణా ప్రొడక్షన్సువారు విడుదల చేశారు

సూపర్ పిక్చర్స్

షబ్ నమ్

"షబ్ నమ్" స్టంట్ పిక్చరే అయినప్పటికీ తెలుగునటి ఎల్ విజయలక్ష్మి హాండీ నటి హెలెన్‌ల నృత్యాలు ఇందులో హెచ్చుగా వున్నవి కొన్ని నృత్యాలను రంగులలో చిత్రించారు ఇటువంటి వాటిలో విజయలక్ష్మి హెలెన్‌ల మధ్య జరిగిన పోటీ నృత్యంఒకటి విజయలక్ష్మి యిందులో యువరాణిగానూ షబ్‌నమ్ అనే సాధారణ యువతిగానూ ద్విపాత్రాభినయం చేసింది ఇదొక విశేషం

ఇందులో హాస్య నటుడుగా పేరుపొందిన మహమూద్ నగం హాస్యపాత్రతనూ మరొక నగం స్టంట్ హీరోగానూ నటించడ ఇంకొక విశేషం

స్టంట్ చిత్రమైనా సంగీత దర్శకురాలు ఉషాఖన్నా సమకూర్చిన సంగీతం శ్రావ్యంగా వుంది పాటలు అన్నీ సొంపుగా వున్నాయి

ఇక కథ మామూలుదే

మహారాజును సేనాపతి విరుచుకుపడడం యువరాణిని నామ మాత్రంగా ముందుంచుకొని అసలు అధికారాన్నంతా తాను చలాయించడం ఇదేసందర్భంలో సేనాపతి అధికారాన్ని అక్రమాలను ఎదిరించి అతని పాలనను కూలద్రోసేందుకు ఒక 'ముసుగు వీరుడు తయారు కావడ ఇతని ధాటికిఅనేకసార్లు సేనాపతి సేనలు పారిపోవడం కడకు సేనాపతి మృతి రాజు విడుదల నాయకి నాయకుల వివాహం ఇత్యాది అంతా రొటీన్‌గా జరిగే కథాక్రమమే

యువరాణిగాను షబ్‌నమ్‌గాను విజయలక్ష్మి అందమైన అహార్యంలో నృత్యాలు చేసింది హెలెన్‌కూడా పోటీనృత్యంలో బాగానే



నెప్టె బయలో విడుదల కానున్న ధాయాని తవారి 'మంచి మనిషి' లో జగయ్య గుమ్మడి జమున

'తోడూ నీడా'

ఎన్ టి రామారావు జమున భానుమతి గీతాంజలి ఎన్ వి రంగారావు నాగయ్య రమణారెడ్డి నాగభూషణం రామకృష్ణ బేబీ శకీలా మొదలగువారు నటిస్తున్న విజయ టిబి మూవీస్‌వారి తోడూ నీడా వచ్చే నవంబరులో ఈస్టు యిండియావారి ద్వారా విడుదల అవుతుంది

జ్ఞప్తి: సముద్రాల (జూ). పాటలు: ఆత్రేయ, సంగీతం కె వి మహదేవన్ ఛాయ ఎం కె రాజు కళ: ఎస్ కృష్ణారావు. దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు



అంధ్ర ఎలి వాణిజ్యమ దరికి 1984 65 సంవత్సరానికి ఆర్యజలుగా ఎన్నుకొనబడిన శ్రీ జాగర్లమూడి కృష్ణమూర్తిదాసు పోటీచేసింది

శ్రీ అన్సి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ఎన్మా ఫిక్చర్సువారు విడుదల చేశారు

ఆగస్టు 21 న విడుదల కానున్న డి బి ఎస్ వారి దాగుడుమూతలు లో బి సరోజాదేవి శారద

సినిమా

'దొంగలు - దొరలు'

శ్రీదేవి ప్రొడక్షన్సువారు తెలుగులో నిర్మించిన 'దొంగలు దొరలు' చిత్రం పూర్తి అయింది ఇందులో శివాజీ గణేశన్ మూడు పాత్రలను ధరించారు దేవిక వాసంతి సంధ్య బాలాజీ మొదలగువారు నటీనటులు. మాటలు రాజశ్రీ పాటలు రాజశ్రీ ఆదినారాయణరెడ్డి సంగీతం ఎ పురుషోత్తం దీనిని పూర్ణా ఎక్చర్సువారు విడుదల చేస్తారు

గుంటూరులో శ్రీ చుండూరు మధుసూదనరావుకుసన్మానం

గుంటూరు ఆగస్టు 12

గుంటూరు చాందూ కళాశాల విద్యార్థి నాటక సంఘమునకు తెనాలి వాస్తవ్యులు ప్రముఖ రంగస్థల రేడియో నటుడు శ్రీ చుండూరు మధుసూదనరావుగారు ప్రారంభోత్సవం జరిపారు

సభకు శ్రీ మాధవపెద్ది హనుమంతరావు అధ్యక్షత వహించారు కళాశాల ప్రిన్సిపాలు లెక్చరరు శ్రీయుతులు పి వి రమణరావు శ్రీ బి దా రామమోహనరావుగార్లు తమ కళాశాల నాటకసంఘ చరిత్రను సమీక్షించి ముఖ్య అతిథిని సభకు పరిచయంచేశారు శ్రీ మధుసూదనరావుగారికి యోచిత సత్కారములతో కాశీరు శాలవను నటరాజ విగ్రహమును యిచ్చారు శ్రీ మధుసూదనరావుగారు తమ కృతజ్ఞతను తెల్పుచూ నేటి నాటక రంగము నటులు అను విషయ పైమాట్లాడారు విద్యార్థులకు నాటకరంగములోని లోపాలు తమ తమ అనుభవాలను వివరించారు.

అనంతరం విద్యార్థులు మానవుడు నాటిక ప్రదర్శించారు

తరువాత శ్రీ మధుసూదనరావుగారు రామదాసు ఏకపాత్రాభినయం చేశారు

ధాల కాలం క్రిందట శ్రీ వి నాగయ్యగారు తలపెట్టి మధ్యలో ఆగిపోయిన 'రామదాసు' తిరిగి నిర్మాణం ప్రారంభం కాగలదని తెలుస్తున్నది ఈ సందర్భంగా నాగయ్య గారి కీర్తి చక్రమియావారికి ఒప్పందం కుదిరిందని తెలిసింది

శ్రీ సాహితీ ఎలిమ్సువారి నవరత్న అదరహస్యం లో దేవిక

నవరత్న ఖడ్గ రహస్యం

ఇంటర్నేషనల్ ఎలిమ్సు వారు స్వతంత్ర దినోత్సవ పండర్భంగా విడుదల చేసిన తెలుగు స్టంట్ చిత్రం 'నవరత్న ఖడ్గ రహస్య

'నవరత్నఖడ్గం' అనే ఒక దాకు కొరకు మార్తాండు డనే జమీందారుకు కరటకుడనే దొంగల మకా నాయకునికి మధ్య యుద్ధం జరిగే ఈ కథ మామూలు స్టంట్ చిత్రాలవలనే నడుస్తుంది

కరటకుడు జమీందారు మార్తాండపై దాడికి వచ్చి, నేర్పుగా అతని ప్రాణాలను వేరే దిక్కుకు మళ్లించి తాను జమీందారు భవనంపై దాడి చేస్తాడు ఆ పరిస్థితిలో రాజి తన యిద్దరు కుమారులు విక్రమ్ విజయ్ లతో పాటు 'నవరత్న ఖడ్గం' కూడా తీసుకొని రహస్య మారం గు డా తప్పించుకొంటుంది

దారిలో పడవ ప్రమాదంలో చిన్న పిల్లలగు యిద్దరు కొడుకులూ తప్పిపోతారు విక్రం కరటకుని చేతులకు చిక్కినందున అతని వద్ద పెరిగాడు

విజయ్‌ను ఒక ఎలుగుబంటి పెంచుతుంది దానిచేతిలో అతడొక 'అడవి మనిషి'గా మాటలు రానివాడుగా తయారయ్యాడు

ఈ యిద్దరన్నదమ్ములూ ఆఖరులో అన్నదమ్ములుగా తెలుసుకొంటారు దుష్టుడయిన కరటకుడు రాణిచేతిలో చస్తాడు కరటకుని తమ్ముడైన వసంతితో విక్రంకూ పోలయ్యకూ మరైన సుమతితో విజయ్‌కూ పెండ్లిండ్లు జరుగుతాయి

మార్తాండగా రాజనాల రాణిగా వడరీ బాయి విక్రంగా ఆశోకన్ విజయ్‌గా అనందన్ వసంతిగా రాజశ్రీ సుమతిగా దేవిక, పోలయ్యగా నాగయ్య నటించారు

సుమతీ వసంతులుగా దేవిక రాజశ్రీలు బాగా నటించారు

శ్రీ సాహితీ ఎలిమ్సువారి ఈ (అనువాద) చిత్రానికి శ్రీ ఎం రంగారావు సంగీతం సమర్పించగా శ్రీ జి విశ్వనాథం దర్శకత్వం వహించారు.

పనమ్ పాటింగులో ప్రధాన పాత్రధారులు అఖారేఖ్ విశ్వజిత్ పాల్గొన్నారు దర్శకుడు అమర్‌కుమార్ మజా సుల్తాన్ పురి వ్రాసిన పాటను సంగీత దర్శకుడు ఓ పి నయ్యర్ ఇతకు ముందే రికార్డు చేయించారు ఆ పాట తాలూకు చిత్రీకరణే ప్రస్తుత షూటింగు.

* * *

సూపర్ మనోజ్‌కుమారులు మరో 50 మంది జూనియర్ నటులతో 'సహీరా' లో ఒక పాట సన్నివేశంలో పాల్గొన్నారు గత కొన్నిరోజులుగా జరుపుతున్న ఈ షూటింగ్ లతో ఆర్ కె నయ్యర్ దీనిని పూర్తిచేశారు. పాటలు రాజేంద్రకృష్ణ సంగీతం: మదన మోహన్

* * *

ఉత్తమ్ చిత్రవారి 'దిల్‌దియా తుఝ్‌కో' ఈస్ట్‌మన్ కలర్ చిత్రం ఇ దోర్-బోట్‌దోర్ షూటింగు లను దర్శకుడు హృషీకేశ్ ముఖర్జీ బోంబే రంజిత్ స్టూడియోలో ఎనిరోజులపాటు జరిపారు రాజశ్రీ విశ్వజిత్ మహమూద్ ముంతాజ్ ఈ షూటింగుల్లో పాల్గొన్నారు. నిర్మాత: ఎన్ సి సిప్పి మాటలు: ఎహ్సాన్ రిజ్వి పాటలు కైఫీ ఆజ్మీ సంగీతం: హేమంత కుమార్

* * *

దర్శకుడు కేదార్ శర్మ మహమూద్‌పై ఒక హాస్య గీతాన్ని చిత్రీకరించారు. బోంబే రంజిత్ స్టూడియోలో పుష్పా ఎక్చర్సువారి చిత్రలేఖ' ఈస్ట్‌మన్ కలర్ చిత్రంలో ఆశోక్‌కుమార్ మీనాకుమారి ప్రదీప్‌కుమార్ నటిస్తున్నారు ఈ చిత్రం దాదాపు పూర్తికావచ్చిందని తెలుస్తోంది ని

రేడియో

బుధవారం, ఆగస్టు 19
శక 1886 శ్రావణ 28

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుభోదయం, ప్రసార వివేసాలు; 6-40 అం వా 6-45 భక్తిరంజని 6 55 సూక్తిముక్తావళి 7-00 తె వా 7-15 చతురంగం; 8-00 అం వా 8-15 లలిత సంగీతం 8-00 సమాప్తి

మధ్యాహ్నం: 12 30 కార్మికుల కార్యక్రమం 1 00 మహిళా సమాజం; 1-30 గానసుధ 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 వాతావరణ సూచన కన్నడ శ్రోతలకు. 2-10 ఉ వా; 2-20 హిందాయ్ బిలోచేర్; 2-30 సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6 05 ప్రాం. వా 6-15 ప్రస్తుతాంశం 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తె వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 చిత్ర కదంబం 8-00 అందరు అందరే - నాటిక 8-30 వయొలిన్; 8 55 ప్రస్తుతాంశ 9-00 అం వా 9 15 ఉ వా; 9-30 ధి రిలే 9-45 భక్తిమాలి లోరి-వద్యరూపకం(హిం దీ) 10-15 వయొలిన్ 10-30 అం. వా; 10-35 సమాప్తి - జన గణ మన

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ 6-40 అం వా; 6-45 భక్తిరంజని 6 55 సూక్తిముక్తావళి 7-00 తె వా 7-15 ఆకాశగంగ 7-30 ఏ పరవ్యాప్తి - వీణ 7-45 వయొలిన్ 8-00 అం వా 8-15 లలిత సంగీతం 8-30 మీనాక్షి రామనాదన్ 8-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 11-45 ఉ॥ పారశాలలకు (ఉర్దూ) 12-15 హై ఏ. వలె 12-30 కార్మికుల కార్యక్రమం; 1-00 మహిళా సమాజం; 1-30 మీరా బెహర్జీ 1-40 హిం. వా 1-50 తె వా 2-00 వాతావరణ సూచన కన్నడ శ్రోతలకు. 2-10 ఉ వా; 2-20 హిందాయ్ బిలోచేర్; 2-30 సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6 05 ప్రాం. వా 6-15 ప్రస్తుతాంశం; 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తె వ 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 చిత్ర కదంబం 8-00 అందరు అందరే - నాటిక 8-30 వయొలిన్; 8 55 ప్రస్తుతాశ 9-00 అం వా 9 15 ఉ వా; 9-30 ధి రిలే 9-45 భక్తిమాలి లోరి-వద్యరూపకం(హిం దీ) 10-15 వయొలిన్ 10-30 అం. వా; 10-35 సమాప్తి - జన గణ మన

హైదరాబాద్ - బి

కడప

285.1 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 8-30 వరకు

39.42 మీ (3955 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం: 8 30 హై ఎ.వలె; 7 45 సమాప్తి

49 02 మీ (6120 కిలోసై)

8 00 హై ఎ. వలె; 9-00 వాతావరణ సూచన సమాప్తి

42 02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 11-45 వీణ 12 30 హై ఎ వలె; 1-30 వేణువు 1-40 హై ఎ వలె 2-00 వాతావరణ సూచన తె అల్ సుబ్రహ్మణ్య అయ్యర్ 2 30 సమాప్తి

3-30 వి రాజలక్ష్మి 3-40 హై ఎ వలె

సాయంత్రం: 6-00 హై ఎ వలె; 8-30 మీనాక్షి రామనాదన్; 8 55 హై ఎ వలె 9-15 సంగీత రూపకములనుండి పాటలు 9 30 హై ఎ వలె 9-45 తె. అల్ సుబ్రహ్మణ్య అయ్యర్ 10 30 హై ఎ వలె 10-35 సమాప్తి - జన గణ మన

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)

60 98 మీ (4920 కిలోసై)

6 40 అం. వా 6-45 మంగళ గానం 7-00 తె వా 7-15 వాద్యగోష్ఠి 7-30 మ ఎ వలె 8 00అం వా 8-15సమాప్తి

211.3 మీ 1420 కిలోసై

41 90 మీ 7160 కిలోసై

మధ్యాహ్నం: 12-00 కార్మికుల కార్యక్రమం; 12 30 మహిళా పారశాలలకు; 1 00 కదంబం; 1-15 వీణ వయొలిన్ వేణువు 1-30 అం వా; 1-40 గీతమాలిక 1-50 తె వా 2-00 మధుర గీతం; 2 10 ఉన్నత పాఠశాలలకు తమిళం 2 40 సమాప్తి

211.3 మీ (1420 కిలోసై)

60 98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం వా 6-05 మ. ఎ వలె 6-20 వాతావరణ సూచన స్థానిక ప్రకటనలు; వాణిజ్యవార్తలు (ఆంగ్లం). 6-30 కార్యక్రమ వివరణ-తమిళం 6-35 నాటక (తమిళం). 6 50 కదంబం 7-00 తె. వా 7-15 చిత్ర గానం; 7-30 హెచ్ వై నారాయణన్ 7-45 విజ్ఞానశాస్త్ర పరిశీలన సమీక్ష 8-00 అందరు అందరే - నాటిక 8-30 మ ఎ వలె 8-55 ప్రస్తుతాంశం; 9 00 అం. వా 9-15 ఆంగ్ల మున 9 30 ధి. రిలే 9 45 పాశ్చాత్య సంగీతం; 10-30 సమాప్తి - జన గణ మన

ఇవేల రాయచూర్ జిల్లాలో 1192 మంది కలరా పోకి 507 మంది మరణించారు

ప్రజోద్యమాలు ప్రారంభమైనదశలో పోటీపార్టీ ఏర్పాటు చాలహానికరం

దేశదేశాలలో పోటీపార్టీలను పోత్సహిస్తున్న చైనా వైఖరిపై ఏలూరుసభలో శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారి ఖండన

ఏలూరు ఆగస్టు 15

ప్రజల యిబ్బందులను తీర్చటానికిగాను దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలను ప్రారంభించిన దశలో పోటీ పార్టీ ఏర్పాటు తీరని నష్టం కలిగించిందని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ చంద్ర రాజేశ్వరరావుగారు ఏలూరు సభలో వివరించారు వివిధ దేశాలలో యిలా పోటీపార్టీల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తున్న చైనా కమ్యూనిస్టుపార్టీ రాయకుల చర్యలను ఆయన ఖండించారు ప్రజోద్యమాలలో అందరు అభివృద్ధి కాముకులను కూడదీయటాన్ని కాంగ్రెస్ తోక పుచ్చుకొని పోవడంగా చిత్రించటం సరికాదన్నారు

శ్రీ రాజేశ్వరరావుగారు ఇటీవల ఏలూరు వచ్చిన సందర్భంలో ఎట్టణమ్మాయిస్కూలు అధ్వర్యాన స్థానిక గాంధీ తం హాలులో బహిరంగ సభ జరిగింది జోరున వర్షం కురుస్తున్నా సభకు జనసమీపమైన సంఖ్యలో ప్రజలు హాజరై ఉపన్యాసాన్ని శ్రద్ధతో విన్నారు.

సభకు పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి వీరమాదనేని విమలాదేవిగారు అధ్యక్షత వహించారు

సభా ప్రారంభంలో జానపద సభ్యులు శ్రీ అత్తలూరి సర్వేశ్వరరావుగారు అంతకుక్రిందటి దినం జరిగిన ఆకలియాత్రలో పాల్గొన్న ప్రజలను అభినందించారు జిల్లా కలెక్టరేట్ ఎట్టణంలోని నిత్యం సరపరా విషయమై మెమోరాండంలో కోరిన విషయాలను కలెక్టర్ ఇచ్చిన సమాధానాన్ని ఆయన ప్రజలకు తెలియజేశారు. పట్టణంలో చౌకదిపోలు నిరిగిగా ప్రారంభించాలనీ మామూలుగా వర్తకులు అమ్మేనిత్యం బియ్యం ధర కిలో 50 పైసలకన్న మి తగకూడదనీ వందరూపాయలు లోపు అదాయంగల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చి, సక్రమంగా బియ్యం అందేట్లుగా ప్రభుత్వం ఏర్పాట్లు చేయాలనీ కోరారు

శ్రీ రాజేశ్వరరావుగారికి పట్టణ బ్రేడ్ యూనియన్ కౌన్సిల్ తరపున పూలమాలను వేసి గౌరవించారు.

పోటీపార్టీ ఏర్పడిన దశ

శ్రీ రాజేశ్వరరావుగారు తమ ఉపన్యాసాన్ని ప్రారంభిస్తూ కమ్యూనిస్టుపార్టీలో చీలికలు రావడాన్ని ప్రస్తావించి ఇలా అన్నారు:

పోటీపార్టీ ఎలాంటి సందర్భాన పుట్టుకొచ్చిందీ మీరు జాగ్రత్తగా గమనించితే మీకు యదార్థాలు సులువుగా బోధపడతాయి

కమ్యూనిస్టు పార్టీ పెద్ద ఉద్యమాలను ప్రజా పోరాటాలను ప్రారంభించి నడుపుతున్న సందర్భంలోనే ఈ పోటీపార్టీ వెలసింది. అధిక ధరలకు అధికసమ్మంలకు వ్యతిరేకంగా కార్మిక కర్షక సంఘాలవారు విరళ ప్రజాలు, అధిక వేతనాలకై ఆందోళన కార్యక్రమాలను నడుపుతున్నప్పుడు ఢిల్లీలో పెద్ద ప్రదర్శనం జరుపుతున్నప్పుడు సంతకాల కార్యక్రమం చేపట్టి మహా విజ్ఞాన పాద యాత్ర నడుపుతున్నప్పుడు పోటీపార్టీవారు తమ కార్యక్రమాలన్నింటికి ఎడ్డం గా పురి అడ్డుతగులుతూ వచ్చారు. పోటీ పార్టీ వారు అడ్డు తగలడంచేతనే పార్లమెంటు ముందు సత్యాగ్రహ కార్యక్రమం ఆగిపోయింది పోటీ పార్టీ సృష్టించిన ఆ చీలికవలననే ఉద్యమానికి నష్టం వాటిల్లింది. ప్రజలకు ఈరోజు తిండి దొరకని స్థితి వాటిల్లింది ఇదేనా వీరి పోరాట కార్యక్రమం? అని ప్రశ్నించారు

ఆయన యింకా యిలా అన్నారు:

ఇక తమ పోటీపార్టీవారు చేసేఆరోపణలకు అంతు లేదు దాంగే బ్రిటిష్ ప్రభుత్వానికి ఏజంటనీ ఆ తర్వాత కాంగ్రెసు ప్రభుత్వంతో లాలూచీపడి, కాంగ్రెస్ తోక పుచ్చుకొని పోతున్నారనీ అభాండాలు వేస్తున్నారు అసలు యదార్థమేమిటి? 1956 లో పాల్ఘాట్‌లో జరిగిన పార్టీ తీర్మానాన్నిగానీ ఆ తరువాత విజయవాడ మహానగర తీర్మానాన్ని గానీ అసలు జరుపుతున్న దేవరు? విజయవాడ తీర్మానంలో కాంగ్రెసులోవున్న ఇతర అభ్యుదయ కాముకులను కూడదీసుకొని వారితో సన్నిహిత సంబంధం పెట్టుకో ని కోటీశ్వరులకు పెట్టుబడి దారులకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను నిర్మించాలని చెప్పాం, కాంగ్రెసులో కలవమని గానీ కాంగ్రెసుతోక పుచ్చుకోమని మాత్రం గానీ ఎవరు చెప్పారు? ఎవరు కేస్తున్నారు?

వారు చెప్పేది కాంగ్రెసును మొత్తంగా వ్యతిరేకించాలని అందుకుమతకత్తులతోనైనా అభివృద్ధి నిరోధక పార్టీలతోనైనా పొత్తులకలవాలని వాదించుతారు. కాంగ్రెస్ దించాలంటే దించితే వచ్చే దెవరు? మతతత్వ శక్తులు కరుణుకట్టిన అభివృద్ధి నిరోధకులు వీరు గద్దెనెక్కించ దలచింది వీరినా? అలా చించండి ఇప్పటికే రాజస్థాన్ మధ్యప్రదేశ్ లాంటి రాష్ట్రాలల్లో అభివృద్ధి నిరోధకులు మతతత్వులకు ప్రాబల్యం అతిశయించుంది. పొంచి కూర్చున్నాడు పోటీ పార్టీవారు కేరళ ఎన్నికల సమయంలో ముస్లీ లీగుతో పొత్తుకలిసి కాంగ్రెస్‌ను దించాలని అన్నారు ఇది విప్లవ కార్యక్రమమా? అది తప్పు మారం అంటే అది దేశానికి ప్రమాదం అంటే కాంగ్రెస్ తోకపుచ్చుకొని పోవటమా?

మీరు పోరాటాలు, పోరాటాలు అని అర్భాటం చేస్తుంటారు కాని అసలు పోరాటాలను ఆవరణలో అడ్డుకొటున్నారు మీరు పోటీపార్టీ పెట్టడం అనేది అభిప్రాయభేదాల వలన గదని చెప్పారు 40 సంవత్సరాల రాజకీయ జీవితం గడిసి 17 సంవత్సరాలు జైలు శిక్షలు అనుభవించి జీవితాన్ని కార్మికోద్యమానికి అంకితంచేసిన వైర్యాన్ దాంగే వ్రాసినట్లు చెప్పే వుత్తరాలు దీనికి కారణంగాదు

అభిప్రాయభేదాలు ఎప్పుడూ వుంటూనే వుంటాయి అంతమాత్రం చేత పార్టీని చీల్చడంగానీ పోటీ పార్టీని పెడ్తడంగాని జరిగి వుండలేదు ఇదంతా చైనావారు ప్రవేశపెట్టిన మధ్య ప్రకారం జరుగుతూ వుంది.

భారతదేశంపై చైనా దాడి జరకముందే 1950 లోనే భారత - చైనా కమ్యూనిస్టు పార్టీల మధ్య భారతదేశంలోని నెహ్రూ ప్రభుత్వము ఎదుర అనుసరించవలసిన వైఖరిపై భేదాలు వచ్చాయి నెహ్రూ ప్రభుత్వాన్ని సామ్రాజ్య వాదుల ఏజంటుగా చైనా తోస్కరం చెప్పింది దానికి శ్రీపేరులైన శ్రీఅజయ్ ఘోష్ అభ్యంతరం చెప్పారు మావేళ ప్రభుత్వంఎదల మేము అనుసరించ వలసిన విధానాలు మా అ దనాలు మము వేనుకోగలం, మీ జోక్య వద్దు అని చెప్పనందుకు శ్రీ అజయ్ ఘోష్‌నే మీరు ప్రభుత్వపు ఏజంటు అని అన్నారు

చైనా దాడిచ్చినప్పుడు మాక్ మోహన్ రేఖ దాటి అనవసరంగా పొచ్చుకొని వచ్చినప్పుడు జాతీయ సమితి తీవ్రంగా ఖండించింది. ఎగసిపడకతైకై ఎదురు నిచ్చింది అంతటితో చైనావారు పూర్తిగా బయటపడి తమ విధానాన్ని సమర్థించని భారతకమ్యూనిస్టు పార్టీని పైనాఇతర దేశకమ్యూనిస్టు పార్టీలపైన దూషణం లేపారు చైనావారు 40 పేజీల గ్రంథాన్ని 12 భాషలో ప్రచురించి పంచిపెట్టారు రేడియోలో వీరు నినలైన మాట్కిస్తున్నారు. వీరు కాదు అని చెప్పడానికి ప్రచారం జేశారు

అనంతరం పోటీపార్టీలకు ఎదురు ఇచ్చారు తమకు వంతపాడని అన్నదేశాల్లోనూ చీలికలు తెచ్చి పోటీపార్టీలకు ప్రోత్సహం జేశారు ప్రపంచంలో 66 దేశాల కమ్యూనిస్టు పార్టీలు భారత దేశంపై చైనా దాడిని ఖండించాయి అంటటితో మెజారిటీ లేకపోయినా మైనారిటీతోనే పోటీ పార్టీలు ప్రారంభించాయి పోటీ పార్టీవారు భారత కమ్యూనిస్టుపార్టీలో పదిహేను అ కాలం మెజారిటీవుందని గొప్పలు చెప్పుకొంటున్నారు మెజారిటీవుంటే బయటకు వెళ్ళాల్సిన అవసరం ఏమిటి? పార్టీ కాంగ్రెస్ జరిగి మెజారిటీతో నెగవచ్చునుగదా?"

ఆ తరువాత శ్రీ రాజేశ్వరరావుగారు పార్టీలో చేరదలచుకున్నవారు ఇ కా చేరవచ్చునని కలుపులు మూసివేయలేదనీ అన్నారు అయితే మెజారిటీ నిర్ణయానికి కట్టుబడి, పోటీ పార్టీని రద్దుచేసుకొని పోటీపార్టీ వ్యక్తులను నిలువుదలచేసి దేశాభివృద్ధికి కలిసిపట్టాలని వారు పనిచేయాలివుందని అన్నారు

ప్రజలు జాగరూకతతో పరిశీలన జరిపి దేశాభ్యుదయానికి అభివృద్ధి కాముకులతో పొత్తు కలిసి పురోగమి దాలని ఎజ్జప్తి చేశారు

ఆ తరువాత అధ్యక్షురాలు శ్రీమతి విమలాదేవి ఉపన్యసించుతూ అధిక ధరలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ నడుపుతున్న ఆకలి యాత్రల్లో పాలొనాలనీ రానున్నసత్యాగ్రహాల్లో విరివిగా ప్రజలు సహకరించి పనిచేయాలనీ కోరారు (వి వి)

ఏలూరు తాలూకాలో కలరా 17 మంది మృతి

ఏలూరు ఆగస్టు 10

ఏలూరు తాలూకా రామారావు గూడెం అనే అగ్రహారంగ్రామంలో కలరా ప్రబ్బుతంగా వ్యాపించింది ఈ గ్రామంలో ఇప్పటికి 50 మందికి కలరా తగిలింది నిన్న సాయంత్రానికి 17 మంది చనిపోయారు

కొవ్వలి గ్రామంలోకూడా ముగ్గురు చనిపోయారు ఏలూరు సమీప గ్రామాల్లో కలరా మళ్ళావిజృంభిస్తున్నట్లువార్తలు అందుతున్నాయి స్థానిక శాసనసభ్యులు శ్రీ అత్తలూరి సర్వేశ్వరరావుగారు ఈ ఎపిడెమిక్ ఆరోగ్యశాఖవారి కాపాడ దృష్టికి తీసుకొనివచ్చి సత్వర చర్యలు తీసుకోవలసినదిగా కోరారు (వి వి)

ప్రదేశ్ స్వర్ణకారసంఘ సర్వసభ్య సమావేశం

విజయవాడ ఆగస్టు 13

ఆంధ్రప్రదేశ్ స్వర్ణకారసంఘ సర్వసభ్య సమావేశం విజయవాడ శ్రీ కామాక్షి స్వర్ణకార సంఘ అధ్యక్షుడు క్లాత్ మర్చంట్సు అసోసియేషన్‌వారి జూబిలీ హాలులో ఆగస్టు 21 వ తేదీన జరుగుతుంది ఈ సమావేశంలో అఖిలభారతీయ స్వర్ణకార సంఘ అధ్యక్షులు శ్రీ బి ఎ పోసి ప్రధాన కార్యదర్శి శ్రీ అనిల్‌ఖన్ స్వర్ణకారసంఘ పాధాన్య కార్యదర్శి శ్రీ సూర్ కాంతవగల్‌గాన్ధ పాల్గొనవున్నారు కాన స్వర్ణకారులందరూ కార్యక్రమములన్నిటా పాల్గొనాలని అహ్వానసంఘ అధ్యక్షులు శ్రీ చోడవరపు రామాచారిగారు ప్రార్థిస్తున్నారు

సాలూరు మున్సిపల్ వర్కర్సు యూనియన్

పాలూరు, ఆగస్టు 12

శ్రీకాకుళం జిల్లా పాలూరు మునిసిపాలిటీ కార్మిక వర్కర్స్ సమావేశము విజయనగరం మున్సిపల్ యూనియన్ కార్యదర్శి శ్రీ డి చక్కుంజయరావుగారి అధ్యక్షతన ఆగస్టు 8 న జరిగింది దీని యూనియన్ స్థానికులు కొన్నారు శ్రీ పి కూర్మారావుగారిని అధ్యక్షులుగాను శ్రీ రంధి పరమేశ్వరరావుగారిని కార్యదర్శిగాను ఎన్నుకొని యూనియన్‌ను రిజిస్ట్రేషన్ చేయుటకు కూడ నిర్ణయించారు.

కిలో బియ్యం ధర 46 పైసలుగా నుండాలి

ప్రొద్దుటూరు కౌన్సిల్ విజ్ఞప్తి

ప్రొద్దుటూరు ఆగస్టు 12

ప్రస్తుతం నిర్ణయించిన ధరలు చాల హెచ్చుగా వున్నందునా వీటికి ప్రస్తుతం మార్కెట్‌లోవున్న ధరలకూ ఏవ తేడా ఏమీ లేనందున వీటిని బాగా తగించి కిలో బియ్యం ధరను 46 నయా పైసలుగా నిర్ణయి చాలని ప్రభుత్వాన్ని కోరుతూ కడపజిల్లా ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానించింది

ఆగస్టు 11 వ తేదీన శ్రీ సోమిశెట్టి చిన్నసుబ్బరాయుడుగారి అధ్యక్షత క్రింద జరిగిన మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశంలో ఈక్రింది తీర్మానము ఏకగ్రీవంగా ఆమోదింపబడింది తీర్మానాన్ని శ్రీ ఎ రామల్లాగారు ఎత్తిపొచించగా శ్రీ చిమ్మని శ్రీరాములు బలపరచారు

ఆహార ధాన్యాలు ఇతర జీవిత అవసరవస్తువుల ధరలు గడచిన 4,5 మాసాల్లోనేనూటికి 50 నుండి 60 వంతు వరకు విపరీతంగా పెరగడతో పట్టణంలో విస్తారంగావున్న చేనేత పారిశ్రామికులు కూలీలు వృత్తి ఎనివారు చిన్న వుద్యోగస్థులు మొత్తం మీద మధ్యతరగతి ప్రజానీకమంతా బ్రతుకు సాగిలేక నానా అవసరు పడుతున్నారు కొన్ని పెద్ద కుటుంబాలు రాత్రిపూట ఎస్తులే నందుకు టున్నారు దేశమెల్లెడలా ఈ ఎదురౌనేవున్న గడ్డుపరిస్థితిని ప్రభుత్వం గుర్తించిందని తెలుసుకొని ఇక బయటపడే మార్గం దొరుకుతుందని ప్రజలు ఎంతో ఆశ పెట్టుకొనియుండిరి కాని ప్రభుత్వం ఇటీవల పట్టణ బియ్యానికి ప్రకటించిన ధరల నిర్ణయము వీరికి తీరని ఆశాభంగం కలిగించింది ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు ప్రస్తుతం మార్కెట్‌లో వున్న ధరలకు పెద్ద తేడా ఏమీ లేదు పైగా కొన్ని రకాల విషయంలో మార్కెటు ధరలకంటే ప్రభుత్వ ధరలే ఎక్కువగా వున్నాయి ఈ ధరలతో ధాన్యం సరపరా చేసేందుకు తెరవబడే డిపోలు చౌక డిపోలని చెప్పడానికి సాధ్యపడదు అదీగాక ధరలు చాలా అధికంగా పెరిగిపోయిన ఇతర ధాన్యాలు జీవిత అవసర వస్తువులు విషయం ప్రభుత్వ గమనంలోకి తీసుకున్నదే కనపడదు

కాన కిలోబియ్యం 1$ 46పైసలు చొప్పున ధర నిర్ణయించి పట్టణంలో ప్రతివార్డుకు ఒక చౌకదిపో పెట్టి ప్రజా కమిటీల ఆజమాయిషీ క్రింద ధాన్య అవసరమైనంత సరపరాచేయాలనీ కొన్నిటు రాగులు కందిపప్పు చక్కెర గుడ్డలు మొదలగు జీవితావసర వస్తువులకు కూడా ప్రజలకు అందుబాటులో ఉండే ధరలను నిర్ణయించాలనీ ప్రజలకు అందుబాటులో ఉండే ధరలను నిర్ణయించాలనీ ప్రభుత్వాన్ని యీ మున్సిపల్ కౌన్సిల్ కోరుతున్నది (వి వి)

రామచంద్రపురం రిక్షావర్కర్సు యూనియన్

రామచంద్రపురం ఆగస్టు 14

తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా రిక్షా వర్కర్సు యూనియన్ సర్వసభ్య సమావేశం రామచంద్రపురంలో ఆగస్టు 7 న జరిగింది దర్పల అన తరం రిక్షా 1 కి రోజుకు మూడు నయాపైసలను సంఘ నిధి క్రింద యివ్వటకు ఏకగ్రీవంగా తీర్మానించారు

ప్రస్తుత వున్న కార్యవర్గాన్ని రద్దుచేసి యీ దిగువ వారితో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

శ్రేయోభిలాషి వానపల్లి అప్పారావు (అధ్యక్షులు) కొమిలి సుబ్బారావు (ఉపాధ్యక్షులు) చీకట్ల వెంకట్రావు (కార్యదర్శి) కర్రి గంగరాజు ముణి వెంకట్రావు దీకోండ సుబ్బారావు అనుమర్తి సత్యన్నారాయణ తురిపూడి మన లయ్యగార్లు

కల్యాణ దుర్గంలో ప్రజల ఆకలియాత్ర

కలా ణదుర్గం ఆగస్టు 10

అనంతపురంజిల్లా కల్యాణదుర్గంలో తహసిల్‌దారు వద్దకు మధ్యాహ్నం సర్వశ్రీ వి ఎర్రిస్వామి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎ యస్ శర్మ ఉప సర్పంచ్ ఎం వా గు శీ సభ్యులు గ్రామ ముఖ్యులు నాయకత్వం వహించిన ఆకలి యాత్ర రెండు వందల మందితో జరిగింది

తహసిల్‌దారుకు కొన్ని వందల సంతకాలు కలిగిన మెమోరాండం శ్రీ తుగి రామప్పగారు చదివి సమర్పించారు

ఎక్కువ డిపోలు కావాలని అంటే కనీసం డిపోకు వెంటనే యేర్పాటు చేయాలనీనీ డిపో 18 1000 కిలోలు అమ్మాలనీనూ మాదన సాధ్యమవదనీ కొంపుల దినాలలో అమ్మాల్సిన కోటాను మరుసటి రోజునైనా అదేరోజునైనా అమ్మించేందుకు చూడగలననీ తాశీల్‌దార్ తెలిపారు ఒటుబాలు జనసమ్మతి పట్టి బియ్యాన్ని యివ్వటానికి కోరగా ఇన్‌పార్టుల్ రేషనింగు ఆలోచనలో వున్నదన్నారు

రాగులు తొన్నలు చక్కెర పెట్టలు మంచినూనె వగైరాలను చౌక డిపోల ద్వారా సరపరా చేయాలని కోరగా గోదుమలు మాత్రం వెంటనే అమ్మితగలనని తెలిపారు గ్రామములో పైగ్రేటు వ్యాపారులకిస్తున్న చక్కెరకోటా సక్రమముగా సంపకము కానందున డిపోలను మార్చిందాలని కోరగా తగు చర్య తీసుకోగలనని ఆయన అన్నారు.

ప్రతి పంచాయితీ గ్రామములోనూ ఒక చౌకధాన్య డిపోను మంజూరు చేయాలని కోరగా వెంటనే పెద్దపల్లిలోను వెగుచుప్పలోనూ ఏర్పాటు చేయగలనని ఎక్కువ తెరవడం ప్రభుత్వ ఉద్దేశంలేదు అధికారపరిధి ఉన్నదనీ తాశీల్దార్ తెలియజేశారు

రామచంద్రపురంలో

ఆగస్టు 11వ తేదీన తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురంలో తాలూకా కమ్యూనిస్టు సమితి ఆధ్వర్యాన ఆకలియాత్ర జరిగింది

తాలూకాలోని వివిధ గ్రామాలనుంచి వచ్చిన ప్రజా సమూహంతోనూ రామచంద్రపురం పట్టణ రిక్షావర్కర్స్ తమ రిక్షాంతోనూ ఊరేగింపుగా బయలుదేరి తహసిల్దార్ కార్యాలయానికి చెళ్ళి మెమోరాండం సమర్పించారు బియ్యం ధరలను తగించి ప్రతి గ్రామంలోనూ చౌక బియ్యం డిపోలను పెట్టాలనీ డిపోలలో అక్కుళ్ళు బియ్యం సరపరా చేయాలనీ కోరినారు మెమోరాండం విన్న తరువాత తహసీల్దారు జనసమూహం వద్దకు వచ్చి దానిలోని విషయాలను ప్రభుత్వానికి తెలుపగలనని సమాధాన మిచ్చారు

మెమోరాండము సమర్పించుటకు తహసిల్దారు వద్దకు వెళ్ళిన వారిలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెదపాటి వెంకట్రావు రిక్షా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ వానపల్లి అప్పారావు శ్రీ గుండేటి సైదరావు పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ తె బ్రహ్మానందం శ్రీ బడుగు నారాయణమూర్తి గార్లు వున్నారు (వి వి)

సామర్లకోటలో

సామర్లకోట పట్టణంలో కమ్యూనిస్టుపార్టీ వివిధ కార్మిక సంఘాల అధ్వర్యాన వందలాది కార్మికులు పెంకు ఫ్యాక్టరీ మున్సిపల్ రికా పంగాణీ వీరయ్య వ్యవసాయ కార్మికులు ఇ కా వివిధ వృత్తులవారు పెద్ద పూరేగింపు జరిపారు. అధిక ధరలను తగ్గించాలనీ ప్రతి వార్డుకి ఒక చౌకడిపో పెట్టాలనీ రేషన్‌కార్డులు ఇవ్వాలనీ కిలో బియ్యం 0-50 పైసలకే అమ్మాలనీ వగైరా వినాదాలను యిచ్చారు

ఆ పాయంత్రం తిలక్‌చౌక్‌లో శ్రీ పుడవల్లి నారాయణమూర్తిగారి అధ్యక్షతను జరుగంగసభ జరిగింది సభలో సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ కాకా జనార్దనరావు పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ పాగా నీలారామస్వామి శ్రీ కామరి వీర్రాజుగార్లు మాట్లాడినారు

మానుకోటలో

మానుకోటలో ఆగస్టు 10 న సాయంత్రం వర్షం కురుస్తున్నప్పటికీ ఆహార ధాన్యాల ధరల పెరుగుదలకు నిరసనగా కరువు నివారణ సంఘం ఆధ్వర్యాన ఊరేగింపు జరిగింది కరువు నివారణ సంఘంలో మార్వెడ మహబూబాబాదు ఆలేరు ఫ్లాగ్ కమ్యూనిస్టు కమిటీలు రైతుకూలీ సంఘాల నాయకులు ఇతరులు కూడా వున్నారు

మానుకోట తాలూకాను కరువుప్రాంతంగా ప్రకటించాలని రూ పాయికి రెండు కిలోల బియ్యం ఇవ్వాలనీ, వారానికి సరిపోను బియ్యం ఇవ్వాలనీ ప్రదర్శకులు కోరారు.

తిరువూరు తాలూకాలో అనావృష్టి

తిరువూరు ఆగస్టు 14

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకాలో అనావృష్టివల్ల దారుణమైన పరిస్థితి లేర్పడినాయి వేసవిలో పట్టిపోయిన చావులలో పైతం యింతవరకు కడవ మునుగుటకు పరిపడ నీరైనా లేదు

చెరువులలో నీరు లేక నేటివరకు నాట్లు పడలేదు అక్కడక్కడ ఏవో కొన్ని చెరువుల క్రింద కొద్దో గొప్పో సాగైనా తాలూకా మొత్తంగా చూస్తే నాళోవంతైనా నాటు పడివుండదు కొన్ని చెరువుల క్రింద ఒక్క యకరమైనా సాగుకాక తూములు తీసుగా వుండిపోయాయి

ఇప్పటికే నాట్లు చాల లేటైనాయి ఇంక చెరువులోకి నీరెప్పుడొస్తుందో తెలియదు

ఈ తాలూకాలో సకాలంలో నాట్లు పడిశేసినవంటలు అస్తు విస్తుగా వుంటాయి నేటి పరిస్థితిలో వేరేచెప్పాల్సిన దిలేదు పోనీనాట్లువేసిన పల్లం దూముల్లో ఎవో మెరకనుంచ వేదాయుంటే ముందుముందు వారికి వర్షాలు పడితేగాని విత్తనాలుకూడ గిట్టవు.

ఈ స్థితిలో నల్లవుపాగుంచి చెరువునుండుకు వానలకు పడిన పూనపైపుకు వర్షాలు చాలక పుడుగు తగిపోయాయి పైపు పెరగేకు తాయిల కడుసుకుపోయి వున్నవి ఈ రోజుల్లో అర్థికంగా కుమిలిపోతున్నరైతులకు కూలీలకు పెనర గజ్జ వగైరా పనులు కొన్న అవుకొనేయి నేయు యీ పనులు ఎంత పండినా వ్యవసాయ ఖర్చులైనా గిట్టవు

వీటికి తోడు గోదుమపిట్టు పై రోకటిపోటన్నట్లు ఆహార వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి ఒక రూపాయి బియ్యం కాయకష్టం చేసే ఒక్క వ్యక్తికి కూడా ఒక దినానికి చాలవు వ్యవసాయపు పనులు వర్షాలవల్ల సాగక కూలీలకు పనులు లేవు పస్తులు తప్పటలేదు

తాలూకాలో యిప్పటికి నిల్వవున్న ఆహార ధాన్యాలు బహుకొద్ది ఇప్పటికే చాలవరకు ధాన్య కొన్నలు తాలూకేతర ప్రాంతాలకు తరలించడాయి తక్కువ వంపరిలో నందే బసంగి వగైరా ఎంటుం పండుసినే ఆశలేదు కొద్దిరోజులలో తిండిగింజల కొరత ఏర్పడక తప్పదు ఈ పరిస్థితిలో ధాన్యం కొనుగోలు ఆపేస్తే గురి చేసి తగవడదు మిల్లర్ల వద్ద వున్న నిల్వ ధాన్యం నీ ధ్యం తాలూకేతర ప్రాంతాలను అంపేందుకు పూనుకుంటున్నారు

ఆ దువల్ల తాలూకాలో వున్న నిల్వలన్నీ తరలి దరాసీ తాలూకాలో అవసరమయిన ప్రతిపోట చౌకదిపోలు పెట్టి మిల్లర్లవద్ద తదితర పెద రైతులవద్ద నిల్వవున్న బియ్యం వగైరా సక్రమ పథకం జరిగేలా చూడాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు (వి. వి)

తణుకు తాలూకా తూరు విప్పర్రు కమ్యూనిస్టు శాఖ ఆదర్శకృషి

తణుకు ఆగస్టు 15

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా తూరు విప్పర్రుకమ్యూనిస్టుపార్టీ శాఖ జనరల్ బాడీ సమావేశం ఈ నెల 6 తేదీన జరిగింది సమావేశానికి తాలూకా పార్టీ కమిటీ కార్యదర్శి శ్రీ టి సూర్యారావుగారు అధ్యక్షతవహించారు సమావేశంలో జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎ

బోనస్ కమిషన్ సిఫార్సులకు ఎగనాం?

కేంద్రప్రభుత్వానికి మంత్రిత్వశాఖల కార్యదర్శులు సిఫార్సుచేసిన వైనం

న్యూఢిల్లీ ఆగస్టు 16

బోనస్ కమిషన్ సిఫార్సుల్లో కొన్ని అంశాలను మార్పు చేస్తూ ఆర్థిక వ్యవహారాలతో సంబంధమున్న కేంద్ర మంత్రిత్వ శాఖల కార్యదర్శులు ప్రభుత్వానికి యీ వారం కొన్ని సిఫార్సులు అంద జేసినట్లు తెలుస్తున్నది

కమిషన్ సూచించిన ప్రకారం పెట్టుబడులపై 7 శాతంగాక అంతకు పైగా లాభం వుండాలనీ, బోనస్ చెల్లింపుకోసం నికరలాభం తేల్చేముందు ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులనూ కంపెనీ లాభాలపై విధి చే సర్ ట్యాక్సునూ కూడా మినహాయించాలనీ కనీస బోనస్ చెల్లించాలనే సూత్రాన్ని పూర్తిగా ఎత్తి వేయాలని వీరి సిఫార్సుల సారాంశమైనట్లు తెలుస్తున్నది

కార్మికులకు చెల్లించే బోనస్‌ను మొత్తం నగదురూపంలో గాక అందులో కొంత భాగం జాతీయ పొదుపు పత్రాల రూపంలో ఇవ్వాలని గూడా వాడు ఎత్తాన్ని చేసినట్లు తెలుస్తున్నది

నాగ భూమిలో కొల్పుల విరమణ

సెప్టెంబరు 6 నుండి అనుమతి

న్యూఢిల్లీ ఆగస్టు 14

కకహ్వ్యంగా ఉన్న నాగా తిరుగుబాటు దార్లపై న్యాయ 6 వ తేదీనుండి ప్రభుత్వం తన దర్యలన్నిటిని నిలిపివేస్తుందని ఆస్సాం ముఖ మంత్రి శ్రీ దాలిహ నేడు కోహిమాలో చెప్పారు

నాగభూమిలో శాంతి పునరుద్ధరణకు యిది దోహదం చేయగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు

శాంతియుత వాతావరణం నెలకొనేందుకు గాను నేటి నుండి ఉభయ పక్షాలు ఎంతో సహనాన్ని ప్రదర్శించగలవనే తానాశిస్తున్నట్లు ఆయన చెప్పారు

సంక్షిప్తమైవున్న నాగభూమిలో ఒక చక్కటి పరిష్కారాన్ని ఈ కాల్పుల విరమణ ద్వారాసాధించే అవకాశముందని శ్రీ దాలిహ మైకేల్ స్కాట్ ఉభయులు భావిస్తున్నారు.

కాల్పుల విరమణపై ప్రభుత్వం చేసిన ప్రకటనకు నాగభూమి ముఖ్యమంత్రి షీలూ ఆవో తన హర్షాన్ని ప్రకటించాడు నాగభూమిలో త్వరలో నే శాంతి నెలకొనగలదనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు

నాగభూమి శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు విజోల్‌కూడా ఈ కాల్పుల విరమణ ప్రకటన పట్లహర్షాన్ని ప్రకటించాడు

నాగా సమస్య అంతిమ పరిష్కారాని కై సంధానాలు సాగి చేయుండు రహస్య తిరుగుబాటుదార్లు తమ దౌర్జన్య కలాపాలను విరమించే విషయమై వారితో ఒప్పందం చేసుకునేందుకుగాను నాగాలాండ్ గవర్నర్ శ్రీ విష్ణు సాహేకు కేంద్ర ప్రభుత్వం అధికారమిచ్చినట్లు విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు ఇక్కడ తెలియజేశారు (కాల్పుల విరమణ ప్రకటన ఇక్కడకు చేరక ముందు ఆ ప్రతినిధి ఈ ప్రకటన చేశారు)

శాంతి ప్రతినిధివర్గం ద్వారా తిరుగుబాటు నాయకులతో శ్రీ విష్ణుసాహే సంప్రదింపులు యేర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది.

అంతర్జాతీయ సరిహద్దుపై భారత పోలీసు దళాలు గస్తీ చర్యలు సాగించాలన్న చరుకును తిరుగుబాటు దారులు అంగీకరించారు

ప్రభుత్వం పెట్టిన షరతులను నాగాతిరుగుబాటు నాయకులు అంగీకరించినట్లు నిన్న సాహే నుండి కేంద్ర ప్రభుత్వానికి ఒకలేఖ వచ్చింది.

శాంతి ప్రతినిధివరం తన ప్రయత్నాలలో జయప్రదమయినట్లు ఇక్కడ భావిస్తున్నారు

శాంతి ప్రతినిధి వర్గంలో శ్రీ దాలిహ మైకేల్‌స్కాట్ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సభ్యులు

గుంటూరుజిల్లా యువజన మహాసభ సన్నాహాలు

గుంటూరు ఆగస్టు 16

4 రోజులలో నర్సారావుపేటలో జరగనున్న గుంటూరు జిల్లా యువజన మహాసభకు ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయి జిల్లా లోని వివిధ ప్రాంతాలనుండి ప్రతినిధులు ఎక్కువ సంఖ్యలో రావటానికి కూడా ఆయా ప్రాంతాలలో సన్నాహాలు చురుకుగా సాగుతున్నాయి

యువజన సభను దిగ్విజయం చేయాలనే దృఢ దీక్షతో వాలంటీరు దళాలు ఏర్పడి ధన ధాన్యాలను సేకరిస్తున్నారు.

ఇప్పటికే అందిన సమాచారాన్ని బట్టి వివిధ ప్రాంతాల నుండి ఈ విధంగా ప్రతినిధులు వస్తున్నారని ఆహ్వాన సంఘ కార్యాలయం ప్రకటించింది

తెనాలి – 25
రేపల్లె – 20
గుంటూరు తాలూకా – 25
గుంటూరు టౌన్ – 20
బాపట్ల – 15

మిగతా కేంద్రాలనుండి వివరాలుఅందలేదు

కజకిస్తాన్‌లో మంచి గోధుమ-పంట

మాస్కో ఆగస్టు 16

సోవియట్ కజకిస్తాన్‌లో యీ సంవత్సరం ఒక కోటి 80 లక్షల టన్నుల గోధుమ పండుతుందని అంచనా వేస్తున్నారు ప్రధాని కృశ్చేవ్ నిన్న కజకిస్తాన్‌లో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ యీ విషయం చెప్పారు.

"కమ్యూనిస్టులు తలపెట్టిన పీడు భూముల పథకం విపలమైందంటూ కమ్యూనిజానికి శత్రువులైన వర్గాలు ప్రారంభించిన దుష్ప్రచారాన్ని మీరు తమ్ము చేశారు. అంటూ ఆయన రైతాంగాన్ని ఉద్బోధించారు.

పాటిల్ లండన్ ప్రయాణం

న్యూయార్క్ ఆగస్టు 15

భారత రైల్వేల మంత్రి శ్రీ యస్ కె పాటిల్ నేడు న్యూయార్క్ నుండి లండన్ బయలుదేరారు

లండన్ పారిస్ నగరాలలో రెండేసి రోజుల పాపున ఉండి జెనీవా మీదుగా ఆగస్టు 22 నాటికి బొంబాయి వస్తారు.

అమెరికాలో శ్రీ పాటిల్ మూడు వారాలున్నారు. రైల్వేలను గురించే గాకుండా అమెరికా నుంచి ఆహార ధాన్యాల దిగుమతులను గురించి కూడా ఆయన అమెరికా అధికారులతో చర్చలు జరిపారు

బొకారో కు రష్యా నిపుణుల రాక

న్యూఢిల్లీ ఆగస్టు 14

బొకారో ఉక్కుకర్మాగార నిర్మాణంగురించి ఇంకా పరిశీలనలు సాగిందదానికి, సాంకేతిక విషయాలను చర్చించేందుకు 21 మంది నిపుణులుగల సోవియటు ప్రతినిధి బృందం ఈ నెల 18 వ తేదీన న్యూఢిల్లీకి వస్తారు.

సోవియట్‌లోని లోహ కర్మాగారాలకు రిజైన్లు తయారుచేసే కేంద్ర సంస్థ గిప్రో మెత్" కు చెందిన కొందరు నిపుణులు గూడా వీరిలోవున్నారు వీరి దేశంలో నాలుగు వారాలుంటారు

రాజధానిలో వీరు రెండురోజు లుంటారు ఆ రెండు రోజులలో నూ కేంద్ర ఉక్కు – గనుల మంత్రి శ్రీ ఎస్ నంజీవ రెడ్డిసీ, ఆకాశ కార్యదర్శి శ్రీ ఎస్ ఎస్ వాఁచూను ఇతర ఉద్యోగులనూ వారు కలుసుకొంటారు అక్కడనుంచి వారు కర్మాగారం నిర్మించే ప్రదేశానికి వెడతారు

భీమవరంలో కలరా 12 మంది మృతి

భీమవరం ఆగస్టు 16

పట్టణ గోదావరిజిల్లా భీమవరంలో మొన్న కలరావల్ల 12 మంది మరణించారు. ధర్మాసు ఎత్తిలో గడులు శాశీలేక కలరా తగిలిన రోగులను చెట్లక్రింద ఉంచుతున్నారు కొంచెం మాట్లాడగలిగే రోగుల్ని వీటిలో వ్రాసిఇచ్చి పంపివేస్తున్నారు.

క్యూబాకు 2 వేల రష్యన్ లారీలు

అమ్మకానికి ఒప్పందం

హవానా, ఆగస్టు 16

ఒక కోటి 10 లక్షల డాలర్ల ఖరీదుచేసే రెండువేల లారీలను సోవియటు యూనియన్ నుండి ఖరీదు చేయడానికి క్యూబా ప్రభుత్వం ఈ వారం ఒక ఒప్పందం కుదుర్చుకున్నది

1965 సీజన్‌నుండి వీటిని చెరుకువాణాకు ఉపయోగిస్తారు

వాహనాల కొరతవల్ల క్యూబాలో చెరుకు రవాణాలో యీ మధ్య బాగా కటకట ఏర్పడింది

ఈ రెండువేల లారీలను సోవియట్ ప్రభుత్వం యీ సంవత్సరాంతంలోగానే ఓడలకెక్కిస్తుంది

టోగ్లియాటీ స్థితి కొంత మెరుగు

రోమ్ ఆగస్టు 16

71 ఏండ్ల వృద్ధుడు, ఇటలీ కమ్యూనిస్టు నాయకుడు పామిరో టోగ్లియాటీ పరిస్థితి కొంత మైరుగైనట్లు నే డొక వైద్యప్రకటన వెలువరించింది

అయన మూడురోజులక్రితం పక్షవాతానికి గురై స్మారకం కోల్పోయారు

యాల్టాలో నేడు విడుదలైన యీ వైద్య ప్రకటనను ఇటలీ కమ్యూనిస్టుపార్టీ విడుదల చేసింది ప్రకటనలో యీ క్రిందివిధంగా వున్నది

గత 24 గంటల్లో కామ్రేడ్ టోగ్లియాటీస్థితి యే మాత్రం క్షీణించలేదు ఆయన శరీర దార్ఢ్యం దీనినిబట్టి వ్యక్తమౌతూవుంది

"అపస్మారకస్థితి గూడా గణనీయంగా తగింది కేంద్ర నాడీమండలం స్థితి కొంత మెరుగైనట్లు కన్పిస్తున్నది. వీరిలో స్పృహ వస్తున్న లక్షణమూ వ్యక్తమైంది ప్రత్యేక నిపుణులు ఆయనకు చికిత్స జరుపుతున్నారు

బ్రిటన్‌లో డాక్ పని వారి సమ్మె సంభవం

లండన్ ఆగస్టు 16

బ్రిటన్‌లోని వివిధ ఓడరేవుల్లో సమ్మెకై వున్న 65 వేల మంది డాకర్లు దేశవ్యాపితంగా సమ్మెకు ఉపక్రమించే స్థితి యేర్పడింది.

తమ వేతనాల విషయం యజమానులతో వారు జరుపుతున్న సంప్రదింపుల్లో ప్రతిష్టంభన యేర్పడింది

భోపాల్ భారీవిద్యుత్ ఫ్యాక్టరీలో అరెస్టులు

పరిస్థితి విషమిస్తున్న స్థితి

భోపాల్ ఆగస్టు 16

భోపాల్ భారీ విద్యుత్ పరికరాల పరిశ్రమ ప్రాంతంలో నిన్న 144 వ సెక్షన్ ఉత్తర్వును ధిక్కరించినందుకుగాను పోలీసులు 84 మంది కార్మికులను అరెస్టు చేశారు

విద్యుత్ కర్మాగారంలో అత్యధిక సంఖ్యాక కార్మికులకు నాయకత్వం వహిస్తున్న పర్మనెంట్స్ లేబర్ యూ యన్ నాయకుడు శ్రీ యం యల్ సక్సేనా జైలులో మరణించారనే వదంతు వ్యాపించడంతో కార్మికులు పెద్ద సంఖ్యలో వీధుల్లోకి వచ్చారు

ఆమరణ నిరాహార దీక్ష సాగిస్తున్న శ్రీ సక్సేనాను 13 వ తేదీన అర్రెస్టుచేసి జైలుకు పంపడం జరిగింది

ఆ రోజు నుండి భోపాల్ నగర మున్సిపల్ ప్రాంతమంతటా 144 వ సెక్షన్ విధించారు

శ్రీ సక్సేనా జైలులో బలాపాగానే వున్నట్లు అధికారులు ప్రకటించారు

నిన్న అరెస్టయిన వారందరినీ వ్యక్తిగత జామీనుపై ఆ తరువాత విడుదల చేశారు

ధరల సమస్యపై ఊరిగిసలాట విధానం

ప్రభుత్వంపై తారాసింగ్ విమర్శ

న్యూఢిల్లీ ఆగస్టు 16

నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టడంలో ప్రభుత్వం ఊగిసలాటవిధానాన్ని అవలంబిస్తున్నదని అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ నేడిక్కడ విమర్శించారు

ప్రభుత్వం ధైర్యంగా తీవ్ర చర్యలు తీసుకుని ధరలను అదుపులోకి తేకపోతే దేశంలో తీవ్ర అలజడులు తప్పవని హెచ్చరించారు

సంత్ ఫతేసింగ్ నాయకత్వానున్న పోటీ అకాలీ పార్టీకి ప్రభుత్వం ప్రోత్సాహమిస్తున్నదని అన్నారు

సంత్ ఫతేసింగ్ ముఖ చేతిలోవున్న అమృతసర్ స్వర్ణదేవాలయాన్ని చేజిక్కించుకునేవరకు విశ్రమించనవద్దని ఆయన తన అనుచరులను హెచ్చరించారు

పాకిస్థాన్ లావోత్సోఫాన్స్ రాయబారి చర్చలు

వియంతియాన్ ఆగస్టు 16

లావోస్ మైదానంలోని జాగిర్ వద్దగల పాకిస్థాన్ లావో కేంద్ర కార్యాలయంపై ఎగురుతున్నప్రభుత్వ పైలటు విమానాలపై పాకిస్థాన్ లావో విమాన విధ్వంసకదళం కాల్పులు జరిపిందని ప్రాన్సు రాయబారి వియత్రే మిల్లెట్ ఇక్కడ అన్నారు.

పారిస్‌లో ఆగస్టు 24 వ తేదీనుండి లావోస్‌లోని మూడుపక్షాల సమావేశం జరిపే విషయమై పాకిస్థాన్ లావో నాయకుడు పొవనో బాంగ్‌తో తాను చర్చలు జరుపుతూండగా ఈ కాల్పులు జరిగాయని ఆయన అన్నారు.

అయితే ఎటువంటి నష్టం సంభవించలేదని శుక్రవారంనాడు మాత్రం ఒక జెట్ విమానాన్ని కూల్చివేసినట్లు పొవనోబాంగ్ తెలియచేసినట్లు ఈ రాయబారి చెప్పారు.

సమావేశ ఏ తెండా విషయమై ఇంకా కొద్ది విభేదాలు ఉన్నాయని ఆయన అన్నారు

దక్షిణవియత్నాం అధ్యక్షుడుగా గుయెన్ ఖాన్ ఎన్నిక

అమెరికా సలహాపై జరిగినట్లు ప్రకటన

సైగాన్ ఆగస్టు 16

దక్షిణ వియత్నాం రాజ్యాంగంప్రకారం ప్రధాని మేజర్ జనరల్ గుయెన్‌ఖాన్ నేడు అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు యుద్ధ మంత్రి వర్గాన్ని తాను ఏర్పరచ్చున్నట్లు ఆయన ఒక ప్రకటన చేశారు

58 మంది ఉన్నత సైనికాధికారులు, గుయెన్‌ఖాన్‌ను అధ్యక్షునిగా ఎన్నుకొన్నారు. నూతన రాజ్యాంగంపై ఓటు చేసినదినాడే వీరే

నూతనరాజ్యాంగంకింద పరిపాలనా అధికారాలు అధ్యక్షునివేఅయినప్పటికీ సర్వాధికారం సైనిక సమితి క్రిందనే ఉంటుంది

ప్రజాస్వామ్యబద్ధమైన శాసనసభ ఏర్పడే అవకాశం లేనందున మార్పులు తీరువలో జరుగవలసి వచ్చునని ఖాన్ తన్నికలవారికి స్పష్టంగానూ అన్నారు

జరిగినట్లు కూడా ఖాన్ తెలిపారు.

నాగవిద్రోహుల చర్యలు శాసనసభలో వెల్లడి

కోహిమా ఆగస్టు 16

గత నాలు మాసాలలో నాగాభూమిలో నాగవిద్రోహుల వినాశకర చర్యలు పరితంగా 15 మంది మరణ దారని 87 గురు గాయపడ్డారని నాగాభూమి ముఖ్యమంత్రి షిలోఆవో గత శుక్రవారం శాసనసభలో వెల్లడించారు.

రక్షక దళాలపై కాల్పులు సాగించటం, పౌరులను ఎత్తుకుపోవటం దోపిడీలు గృహదహనాలు సాగించటం వంటి నీచ కార్యాలను ఎన్నో నాగ విద్రోహులు కావించారని ఆయన చెప్పారు.

బీహారు ముఖ్యమంత్రి కుచేల సంతానం కుబేరులైన తీరు

అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చల్లో వెల్లడియైన విశేషాలు

పాట్నా ఆగస్టు 15

బీహార్‌లో శ్రీ సాహీ మంత్రివర్గం ఏర్పడి 11 నెలలయింది ఇటీవలనే శాసన సభలో ప్రతిపక్షాలు మంత్రివరంమీద అవిశ్వాసతీర్మానం తెచ్చాయి తీర్మానం వోడిపోయినా మంత్రి వర్గం బంధారం బయటపడింది

రాష్ట్రంలో ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి ఆహార సమస్య చాలా క్లిష్టం అయింది రాష్ట్రంలో అనేకచోట్ల ప్రజలు తిండి లేక మాడుతున్నారు ఆకలి చావుల వార్తలు వినవస్తున్నాయి ఈ దుర్భర పరిస్థితులను వ్యతిరేకిస్తూ రాష్ట్రమంతటా ఆకలి యాత్రలు ప్రదర్శనలు జరుగుతున్నాయి ప్రభుత్వం దొంగనిల్వదారుల కనుకూలమైన విధానాన్ని అనుసరిస్తున్నందుకు నిరసనగా కమ్యూనిస్టు శాసన సభ్యులు మూడురోజులపాటు శాసనసభా భవనముందునిరశనవ్రతంచేశారు శాసనసభలో ప్రతిపక్షాలు ప్రభుత్వ విధానాలను తూర్పార బడుతున్నప్పుడు దానిని బలపరుస్తూ నగరంలో సార్వజనీక సమ్మె జరిగింది. ఆనాడు నగర జీవితం యావత్తూ స్తంభించిపోయింది

ఈ దశలో వచ్చిన విశ్వాసరాహిత్య తీర్మానం ప్రజలలో ఎంతో ఆసక్తిని కలిగించింది ప్రభుత్వాన్ని సమర్థి దదలచుకున్నవారికి చర్చలలో ఇంచుమించు నోరాడనే లేదు శాసనసభలో సంఖ్యాబలం ఒక్కటే సాహసం జయిత వద వేసింది కాని ఆయన బ్రతుకుబండార కూడా జయటపడింది ప్రభుత్వాన్ని సమర్థిస్తూ కాంగ్రెసు శాసన సభ్యులే మంత్రులమీద అరోపణలను చదువుల్లో పేర్కొంటూ ఆనందపడారు

ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె ఎస్ సింగ్ ముఖ్యమంత్రి చర్యలను వరసగా పేర్కొని ఆయన బీహార్ కైదాన్‌గా వర్ణించారు శ్రీ సాహేకు అనుగుడు కొడుకులు అయిదో కొడుక్కి వదిలక్షల రూపాయల కంట్రాక్టు యిచ్చాడు గని కొడుక్కిస్తాడు మరో కొడుక్కి అరోకొడుకు అడ్డుట్రక్కులు దబ్బుచెల్లించి కొనేయగిరగాడు ఒక కొడుకును రీజినల్ ట్రాన్సుపోర్టు అపీలుకుగా నియమించాడు ఈ చిట్టచివరిది తప్ప మిగిలినవాటి నన్నింటినీ శ్రీ సాహే నిరాకరించాడు

రాజ్యాంగ చట్టాన్ని అతిక్రమించడం, పరిపాలనలో పటుత్వం వన్నగిల్లచేయడం, కులతత్వం ముఖ్యతత్వం బంధుప్రీతి అనుసరించడం పారిశ్రామికాభివృద్ధికి ఆటంకం కలిగించడం వ్యవసాయాభివృద్ధికి విఘాతం చేయడం. ఆహార సంక్షోభం కలిగించడం ధరలు పెరిగిపోవడం మొదలయిన అరోపణలు ఆ రెండు రోజుల చర్చల్లో మంత్రి వర్గాన్ని ఊపివేశాయి

ముఖ్యతత్వం బంధుప్రీతి గురించి మాట్లాడుతూ ప్రతిపక్షనాయకుడు ముఖ్యమంత్రి మద్దేశించి మీ ఆర్థిక మంత్రి ఈ విషయాలలో గురువు తల తన్నేరు. –అని వర్ణించారు.

ఆయన స్కూళ్ళు పెనేజింగ్ కమిటీలకు తన మనుష్యుల్ని తప్ప ఇతరులను నియమించనేలేదు పరితంగా ఆయన ఏర్పరచిన 300 కమిటీలలో 250 కమిటీల వ్యవహారం కోర్టులకెక్కింది."

అవిశ్వాసంగా తద్విన అరోపణలలో అధికభాగానికి సమాధానాలు లేవేలేవు తన మీద వచ్చిన అరోపణలలో కొన్నింటికి మాత్రం అందులోనూ కొడుకులకు సంబంధించినవానికి ముఖ్యమంత్రి సమాధానాలిచ్చాడు

కీన్యా కు రిపబ్లిక్ రాజ్యాంగం

నైరోబీ ఆగస్టు 14

కామన్వెల్తులో స్వతంత్ర దేశంగా కీన్యా అవతరించి ఈ డిసెంబరు 12 వ తేదికి ఏడాది అవుతుంది

ఈ విషయాన్ని పార్లమెంటులో ప్రకటిస్తూ ప్రధాని జోమో కెన్యాట్టా అక్టోబరు మూడోవారంలో రాజ్యాంగ చట్టం సవరించబడిన రూపంలో సభ ముందుంచబడుతుందనీ అవసరమయితే సమావేశాల నొక్కటి ఆనవాళ్ళ పేరగ జరుగుతుందనీ చెప్పారు

కీన్యాను అనుగుణమయిన రూపంలో రిపబ్లికను ప్రభుత్వం మారిన రాజ్యాంగ చట్ట ప్రకారం ఏర్పరచబడుతుందనీ ఆయనఅన్నారు

రాజ్యాంగ చట్టంలోని విషయాలను శ్రీ కెన్యాట్టా క్రోడీకరిం దారు.

1 ఒక అధ్యక్షుడుంటాడు. ఆయనే రాష్ట్రపతి పార్లమెంటుకు బాధ్యత వహించే మంత్రి మండలి వుంటుంది

2 పార్లమెంటులోని మెజార్టీ పార్టీ నాయకుడే అధ్యక్షుడుగా వుంటాడు పార్లమెంటు సభ్యుల నుంచి ఆయన తన మంత్రివర్గాన్ని నియమిస్తాడు

3 అధ్యక్షుని పదవీ కాలం పార్లమెంటు జీవిత కాలానికి అనుబంధించి వుంటుంది

ప్రాథమికహక్కుల విషయంలోప్రభుత్వం మార్పులేమీ చేయదలచలేదని న్యాయవిధానాన్ని పౌరహక్కులనూ మార్చ బోవ పోవ ఆయన ఒక ప్రకటన చేశారు

శాసనసభ అత్యవసర సమావేశం జరపాలని శ్రీ వావిలాల విజ్ఞప్తి

హైదరాబాద్ ఆగస్టు 16

రాష్ట్రంలో నెలకొనివున్న ఆహారపరిస్థితిని గురించి చర్చించేందుకు శాసనసభ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఇండిపెండెంటు సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య నేడొక పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ 10 మంది సభ్యులతో ఎన్నికల కమిటీని ఎన్నుకొంది.

అభ్యుదయ కాంగ్రెస్ వాదుల సదస్సు

న్యూఢిల్లీ ఆగస్టు 16

ఉత్తర భారత దేశంలోని అభ్యుదయ కాంగ్రెసువాదుల సదస్సు సెప్టెంబరు 6, 6 తేదీల్లో ఇక్కడ జరుగనున్నది ఈ సదస్సును ఏర్పాటుచేస్తున్న కమిటీకి మాజీ కేంద్రమంత్రి శ్రీ కె డి మాళవీయ అధ్యక్షులు.

సదస్సుకు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ అధ్యక్షత వహిస్తారు

సదస్సులో హోం మంత్రి శ్రీ నందా శ్రీమతి ఇందిరా గాంధీ శ్రీ వి కె కృష్ణ మీనన్ ప్రభృతులు పాలొంటారు.

దీని తరువాత ఇటువంటి సదస్సులను మరి రెండింటిని ఏర్పాటు చేయనున్నారని తెలుస్తున్నది వీటిలో ఒకటి హైద్రాబాద్‌లో జరగవచ్చు

ఉపనేతల్ కాంగ్రెస్ మహాసభ తీర్మానాన్ని సత్వరగతిలో అమలు జరపటం ద్వారా కాంగ్రెసును విద్రాంతరీత్యా నిర్మాణరీత్యా బలపరచాలని విజ్ఞప్తి చే కాంగ్రెస్ కార్యకర్తలు తమసదస్సులో పాల్గొంటున్నారని శ్రీమాళవీయ అన్నారు

బ్యాంకు ఉద్యోగుల కోర్కెలపై త్రైపాక్షిక సమావేశంవాయిదా

న్యూఢిల్లీ ఆగస్టు 16

బ్యాంకు ఉద్యోగులతో యజమానులతో లేబర్ కమిషనర్ శ్రీ శేషసింగ్‌సాహ్నా జరిపుతున్న సమాలోచనలు మంగళవారం వరకు వాయిదా పడ్డాయి.

శ్రీ సాహ్నా బ్యాంకు ఉద్యోగులతోనూ యజమానులతోనూ విడివిడిగానూ అందర్నీ కలిసి నాలు రోజుల చర్చలు సాగించిన తదుపరి సమావేశం ఈ విధంగా వాయిదా పడింది.

తాం గ్లాదేశాలు జరిపిన చర్చల పరిణామంగా బ్యాంకు ఉద్యోగుల యజమానుల మధ్య ఏర్పడిన విభేదాలను కొంతమేరకు తగిందగిగినవని శ్రీ సాహ్నా తెలిపారు. ఇ తరకు ఎట్టి రాజీ ప్రతిపాదనను ఇరువర్గాలు అంగీకరించలేదు శ్రీ సాహ్నా ప్రతిపాదించిన సూత్రాన్ని ఇరువర్గాలు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

నాగవిద్రోహుల చర్యలు శాసనసభలో వెల్లడి

కోహిమా ఆగస్టు 16

గత నాలు మాసాలలో నాగాభూమిలో నాగవిద్రోహుల వినాశకర చర్యలు పరితంగా 15 మంది మరణ దారని 87 గురు గాయపడ్డారని నాగాభూమి ముఖ్యమంత్రి షిలోఆవో గత శుక్రవారం శాసనసభలో వెల్లడించారు.

రక్షక దళాలపై కాల్పులు సాగించటం, పౌరులను ఎత్తుకుపోవటం దోపిడీలు గృహదహనాలు సాగించటం వంటి నీచ కార్యాలను ఎన్నో నాగ విద్రోహులు కావించారని ఆయన చెప్పారు.

మీటర్‌గేజ్ రైలుకు ప్రమాదం

హైదరాబాద్ ఆగస్టు 16

ముండ్‌ఖేడ్–అదిలాబాద్‌మీటర్‌గేజ్‌మార్గంలో హిమాయత్‌నగర్–నహర్‌ప్రకుండ్ స్టేషన్లమధ్య బ్రేక్‌వాన్‌తోసహా మూడువేగన్లు తలక్రిందు యాయి బ్రేక్‌మన్‌ఒకమాత్రం కొద్దిగాయాలు తగిలాయి ఎవరికీ ఎటువంటి గాయాలు తగలలేదు.

దానికి ఒప్పుకోవడం లేదన్నారు

వాయువ్య రాష్ట్రాలలో దాడులు జరగకముందు ఉభయ పక్షాలూ ఇచ్చిన వాగ్దానాలకూ ఇప్పుడిచ్చిన వాగ్దానాలకూ తేడా వున్నదాయని విలేకరు లడిగారు

అధ్యక్షుని వద్దనుంది దిగువ వరకూ జనరల్ గ్రీవాన్‌తో ఇటు వేపునా అటు టర్కీ జాతీయుల నాయకుల నుంచికూడ హామీలు లభించాయని శ్రీ తిమ్మయ్య అన్నారు.

గ్రీకు జాతీయులు టర్కీ ప్రాంతాలకు ఆహారధాన్యాల దిగుమతి రదుపరచడం వెంటనే జరగకపోవచ్చునని అక్కడ తిండి పుట్టకలంగానే వుందని వీరనడం మాకు అన్నం లేదని వారనడం పరిహాసమేనని శ్రీ తిమ్మయ్య అన్నారు

యథార్థ పరిస్థితి పరిశీలనకు కొందరిని నియమించాలనీ వారి నివేదిక త్వరలోనే అందగలదనీ ఆయన అన్నారు

సోవియట్ ప్రకటనకు టర్కీ జాతీయుల హర్షం

నికోసియా ఆగస్టు 16

సైప్రస్‌లోని గ్రీకు, టర్కీ జాతీయుల ఉభయుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని సైప్రస్ సమస్య పరిష్కారానికి ప్రయత్నాలు కొనసాగిస్తానని సోవియట్ ప్రభుత్వం నిన్న చేసిన ప్రకటనకు సైప్రస్‌లోని టర్కీ జాతీయులు నేడు హర్షం వెలిబుచ్చారు

టర్కీ జాతీయులు విడుదలచేసిన ప్రకటనలో ఇంకా ఇలా ఉంది:

దట్టాన్ని రాజ్యాంగాన్ని తన చేతుల్లోకి తీసుకుని సైప్రస్‌లోని టర్కీ జాతీయులపై అప్రకటిత యుద్ధాన్ని సాగిస్తున్న జాతిపై సోవియట్ ప్రభుత్వం ఈ ప్రకటనకనుగుణంగా తన ప్రభావాన్ని కలుగజేయగలదని టర్కీ జాతీయులు ఆశిస్తున్నారు

సైప్రస్ స్వాతంత్ర్యానికి హామీ ఒప్పందం క్రింద టర్కీ జోక్యం చేసుకోటం విదేశ దండయాత్ర కాదు స్థానిక ఏర్పాట్లతోనే పరిష్కారయిస్తే సమస్యలలో బలాన ప్రణాళికను ధిక్కరించి సోవియట్ జోక్యం చేసుకోదని ఆశిస్తున్నాం అని ఆ ప్రకటనలో ఉంది.

అంకారాలో భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో కీ॥ శే ప్రధాని నెహ్రూ గత ఆగస్టు 15 వ తేదీన చేసిన ప్రసంగం తిక్కార్థాను వినిపించారు.

ఇండొనేషియాను చుట్టు ముట్టడానికి సామ్రాజ్యవాదుల ఎత్తుగడే-మలేషియా

అందుచే దానిని ధ్వంసంచేసి తీరుతామని సుకర్నో స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం

జకర్తా ఆగస్టు 17

"సామ్రాజ్యవాదులు ఇండొనేషియాను బాహాటంగా చుట్టు ముట్టడానికి చేస్తున్న యత్నాలలో మలేషియా సమాఖ్య నిర్మాణం ఒకటి గనుక ఈ సమాఖ్యను ధ్వంసం చేసి తీరుతాం" అని ఇండొనేషియా అధ్యక్షుడు డాక్టరు సుకర్నో నేడు తమ దేశ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ప్రతిజ్ఞ చేశారు

మెర్డెకా (స్వాతంత్ర్య) మైదానంలో చేరిన లక్షలాది ఇండొనేషియాప్రజలు దిక్కులు పిక్కటిల్లేటట్లు ఈ నినాదాన్నే తిరిగి యిచ్చారు.

శ్రీ సుకర్నో తమ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో తమ పైన్యం సామ్రాజ్యవాదులకు గుండెలో గాలంగా ఉండనీ తమ నౌకాబలం పొడవంగాను సుశిక్షితంగాను తూడి ఉండనీ అగ్నేయాసియాలో తమ విమాన బలాన్ని మించిన బలం లేదనీ తమ పోలీసు బలంకూడా అధునాతనంగా ఉండనీ సుకర్నో హెచ్చరించారు.

అనియాళ సంబంధించినంతవరకు డీగోల్ వాస్తవికమైన పైఖరి అవలంబించుతున్నారని సుకర్నో అన్నారు.

లావోస్ లోని మూడు పక్షాలు ఇండొనేషియాలో సమావేశం కావడానికి తాము వంతోషంతో అంగీకరిస్తామని అన్నారు

రెండవ ఆసియా – ఆఫ్రికా మహాసభలో పాలొనే వారి విషయమై అభ్యుదయ విప్లవశక్తులలో ఎటువంటి చీలిక కలగబోదనే తాము ఆశించుతున్నట్లు తెలియజేశారు. (సోవియట్ ఇందులో పాల్గొనవారని చైనా అభ్యంతరం పెడుతున్న దృష్ట్యా)

ఇండొనేషియాలో పెత్రేకలను వేస్తున్న విదేశీయ సంస్కృతిని తుడిచిపెట్టి జాతీయ సంస్కృతిని పెంపొందించాలని సుకర్నో అన్నారు ఇండొనేషియా ప్రజలుతమ ఆహారపు అలవాట్లను మార్చుకోవాలనీ, వరి అన్నంతో బాటు తొన్నుంకూడా తినడం నేర్చుకోవాలని అన్నారు.

ఇండొనేషియాకు రాకెట్ ఆయుధాలుకూడా

ఇండొనేషియాకు శుభ సందేశాలు

న్యూఢిల్లీ ఆగస్టు 17

ఇండొనేషియా నేడు జాతీయదినోత్సవం జరుపుకుంటున్న సందర్భంలో భారత రాష్ట్రపతి రాధాకృష్ణ విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ ఇండోనేషియా అధ్యక్షునికి విదేశాంగ మంత్రికి తమ శుభాకాంక్షలను అందజేశారు

భారత-చైనాలతో కొలంబో రాజ్యాల రౌండ్ టేబిల్ సమావేశం: శ్రీ జయప్రకాశ్ నారాయణ సూచన

అహమ్మదాబాద్ ఆగస్టు 16

సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే కొంత కాలంక్రితం నిస్సైనిక మండలం గురించి చేసిన ప్రతిపాదన చైనాకు అంగీకారంగా ఉంటే చైనా భారతదేశాలతో రౌండుటేబిల్ సభను ఏర్పాటు చేయడానికి కొలంబో రాజ్యాలు చొరవతీసుకోవాలని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నేడిక్కడ జరిగిన ఒక బహిరంగసభలో అన్నారు

న్యూఢిల్లీలోని సింహళ హైకమిషనర్‌తో భారత – చైనా పరిహరించ సమస్య గురించి చర్చించాను శ

తెలుపు ఆయింట్‌మెంట్
బి-టెక్స్
తామర, దురద, కురుపులు, గజ్జి, మొటిమలు, పుండ్లు, చలితో చెయ్యి కాలు పగుళ్లకు, జంతువుల దేహముమీద గాయములకు వాడినచో అవి తప్పక నయమగును
ప్రోప్రైటరు: మూంగలాల్ శాస్త్రిగారి విజయవాడ

శ్రీ గిరిజా గైడ్సు
3, 4 5, తరగతులకు ఇంగ్లీష్‌తోసహా అన్ని సబ్జక్టులు ఉంటాయి:
(5 వ తరగతికి ఉపవాచకము కూడ చేర్చబడింది)
6 వ తరగతి తెలుగు ఉపవాచకముల నోట్సు రు 1-05
SUVARNA

మీ కోసమే తయారైనది...
కొత్త లైఫ్‌బాయ్



చూశారండి మీ క్రిమిహరమైన లైఫ్‌బాయ్
కొత్తరూపు సుందరమైన
కొత్త కాగితపుపై మూత పట్టుకొనుటకు
వాటమైన కొత్త ఆకారంగల విల్లు మీకోసమే
తయారైంది నిసింధుతుంది దానితో స్నానం మీకు
ఆరోగ్యవంతమైన హాయి గొలిపాలి
కొత్త లైఫ్‌బాయ్ వల్లను వేడి కొనండి!

ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యమువున్నది

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

ప్రతిపక్షాలకు నందా బెదరింపు

ఆందోళనను అణచివేస్తానని

న్యూఢిల్లీ ఆగస్టు 16

ఉత్పత్తిని దెబ్బతీసేవిధంగా ప్రతిపక్షాలు ఆందోళన సాగిస్తే దానిని నిర్దాక్షిణ్యంగా అణచివేస్తామని హోంమంత్రి శ్రీ నందా నేడు బెదరించారు నరుకులను దొంగతనంగా నిల్వచేసి ఆహార పరిస్థితిని విషమింపచేయవద్దని హోంమంత్రి వాణిజ్య వర్గాలకు విజ్ఞప్తి చేశారు

ఆహార ధాన్యాలను దొంగతనంగా నిల్వచేయటం దేశంలో అనేక తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని ఆయన అన్నారు

ఆహార పరిస్థితిపై భారత సేవక్ సమాజ్ ఏర్పాటు చేసిన ఒక గోష్ఠిలో ఆయన మాట్లాడుతూ వ్యాపార వర్గాలు సమాజం పట్ల తమ వంతు కర్తవ్యాన్ని గుర్తించి గౌరవంగానూ చిత్తశుద్ధితోనూ వ్యవహరించక దొంగతనంగా నిల్వ చేయటం వంటి చెడు పద్ధతులకు పాల్పడితే అందువల్ల తమ ప్రాణాలకే ముప్పు తెచ్చుకోవటంగాక తమ బిడ్డల ప్రాణాలకూ ప్రక్కనున్న వారికి సమాజానికి దేశానికి ప్రమాదం తెచ్చిపెట్టిన వారవుతారని నందా అన్నారు.

ఆహార సమస్యపైనా అధిక ధరలకు విరసనగా ప్రతిపక్ష పార్టీలు నాయకత్వాన జరుగుతున్న ప్రదర్శనలను ఆందోళనా ఉద్యమాలనుగురించి నందా ప్రస్తావించి ఆందోళన శాంతియుతంగా సాగినంతకాలం ప్రభుత్వం ఎటువంటి చర్యకూ పాల్పడదని తాను రాష్ట్ర ప్రభుత్వాలకు చేయబడ్డ వాగ్దానాన్ని అన్నారు.

ఆయన ఇంకా ఇలాఅన్నారు: "కాని దేశంలో ఉత్పత్తిని అటంకపరిచే చర్యలను వేటినీ సహించం ఉత్పత్తిని ఆటంకపరిచే దారిలో ప్రతిపక్ష పార్టీలు తమ ఆందోళనను సాగిస్తే ప్రభుత్వం దానిని నిర్దాక్షిణ్యంగా అణచివేస్తుంది

ఉత్పత్తుల కొరత వున్నప్పుడు సమాజం కొన్ని ఇబ్బందులను ఎదుర్కొనటం సహజం కాని ఆ ఇబ్బందులను మనం ఎదుర్కొనడానికి మనం సన్నద్ధం కావాలి కరువు కొరతవున్నప్పుడు మొత్తం సమాజం సిద్ధమయితే ఆ సమస్యను ఎదుర్కొనటం సాధ్యమే

కాని ఆ స్వల్ప కొరతకే ధరలు పెరుగుతున్నాయి మొత్తం మీద చూస్తే సరుకులు పుష్కలాయి స్వల్పంగా కొరత వుంటే వుండవచ్చు వున్న కొరత ఎక్కువేమీ కాదు అయినా ధరలు పెరుగుతున్నాయి అందువల్లనే దొంగనిల్వలు వున్నాయంటున్నాను దొంగ నిల్వలు అనేవి ఏ స్థాయిలోనయినా ఉండివుండవచ్చు

[illegible]

దోపిడీని ఎదుర్కొనడానికి ప్రజలను సమాయత్తం చేయటానికి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలి గాంధినాయకత్వం క్రింద అలా ముందుకు వచ్చినవాడు ఒకొక్కడు అస్తమిస్తున్నాడు

హింసిక అర్థికవిప్లవం సాగుతున్న దేశంలో ప్రజలకు ఇటువంటి ఇబ్బందులు ఎదురవుతూనే వుంటాయనీ ఆ ఇబ్బందులు లవ్వింటినీ స్థైర్యంగా ఎదుర్కొని పరిష్కరించుకోవాలనీ గోష్ఠిని ప్రారంభిస్తూ శ్రీ అశోక మెహతా అన్నారు మన లక్ష్యాలను కుదించుకోవటం ద్వారా ఈ ఇబ్బందులు పరిష్కారం కావని ఆయన అన్నారు

మ. ప్రదేశ్ ముఖ్యమంత్రి వాగ్దానభంగం

ప్రజల అసంతృప్తి

భోపాల్ ఆగస్టు 15

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి పి మిశ్రా పరిస్థితి చాల ఇబ్బందికరమైనది ఆయన అధికారంలోకి వచ్చి పది నెలలే అయింది వస్తూనే భూమి పన్ను హెచ్చింపుడట్టాన్ని రద్దుపరచాడు స్వల్పమైన పద్ధతులలో పరిపాలన సాగిస్తానని బస్సుల్ని జాతీయం చేయడంవంటి సోషలిస్టు కార్యక్రమాల నమలపరిస్తానని వాగ్దానాలు చేశాడు రాష్ట్ర ప్రజ ఉత్సాహభరితం అయింది అయితే 10 నెలల లోపునే ఆయన ఆ ప్రతిష్ఠనంతనూ కోల్పోయాడు

ఆయనరాగానే జాతీయం చేయడంమాట ఎల్లావున్నా, బస్సు రేట్లు విశేషంగా పెరిగిపోయాయి రాష్ట్రంలో పెద్ద ఆందోళన జరిగాక వానివి తగ్గించడానికి వాగ్దానం చేశాడు కాని అవి తరవాత అమలు జరగలేదు

పైగా ఆయన సహాయంతో రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షస్థానం చేరిన శ్రీ కన్హయ్యలాల్ ఖాదీవాలామీద హైకోర్టు ద్వారా కేసు లో తెలిపిన అభిప్రాయాలు ముఖ్యమంత్రికేకాదు యావత్తు కాంగ్రెసు సంస్థకూ అప్రతిష్ఠ తెచ్చిపెట్టాయి

వీనికి తోడు రాష్ట్రంలో ఆహార సమస్య గడ్డు దశకు వచ్చింది ఇది మిగులురాష్ట్రం అక్కడ అన్నం లేకపోవడం! రాష్ట్రంలో ఆహారం దొరకని ప్రాంతాలలో వివిధ వ్రదేశాలలో వివిధ ప్రతిపక్షాలు ఆందోళన నడిపించాయి ధరల పెరుగుదలకు ఆహారకరువుకు అసమ్మతిగా వివిధ పార్టీల నాయకులు నిరాహార వ్రతానికి కూడా సంసిద్ధం అవుతున్నారు ప్రభుత్వం ఎందరో కార్యకర్తల్ని అరెస్టు చేసింది కాని ఫలితం శూన్యం

ప్రతిపక్షం నుండే గాక కాంగ్రెసులో కూడ ఆయన అనుసరిస్తున్న ఆహార విధానం మీద తీవ్రవ్యతిరేకత వ్యాపించింది ఆహారశాఖ వ్యవహారాలలో అడుగడుగునా కళగచేసుకొని పని జరగ నివ్వడం లేదని ఆహారమంత్రి శ్రీ గౌతమ కర్మకు చికాకు ప్రదర్శించుకున్నాడు ప్రభుత్వ విధానాలకు కాంగ్రెసువారసమాధానం చెప్పుకోలేక స్థితిలోపడ్డాడు

ఆయన మంత్రివరం మీద తీవ్రమైన అపనిత అరోపణలు, పెండ్లు సంపాదించడం గాని, వేలంవేయడంగాని లేకుండా ఆంధ్ర నుంచి వచ్చిన బియ్యాన్ని ప్రైవేటు వర్తకులకు ఇవ్వడం గురించి సంయుక్త సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకుడు శ్రీ నిరంజన సింగ్ ఎం పి కేంద్ర విజిలెన్సు కమిషనరుకు తెలియ పరచారు.

అహమ్మదాబాద్ కాల్పులపై హోం శాఖ విచారణ

న్యూఢిల్లీ ఆగస్టు 15

అహమ్మదాబాద్‌లో ఆగస్టు 5 న పోలీసులు జరిపిన కాల్పుల గురించి వివరంగా రిపోర్టు సమర్పించవలసిందిగా కేంద్ర హోంశాఖ గుజరాత్ ప్రభుత్వాన్ని అడిగినట్లు తెలుస్తుంది.

ఎటువంటి పరిస్థితులలో కాల్పులు జరిగాయి? కాల్పులు జరపవలసిన పరిస్థితుల గూర్చిన వివరణలు, అదేలాగు ఎంతవరకు పాటించబడినాయి? — నివేదికలో తెలుపాలని కోరబడింది.

ఆగస్టు 5 న అహమ్మదాబాద్ కర్ఫ్యూలాలో మొత్తం 6 గురు మరణించారు. పోలీసుల కాల్పులలో 5 గురు పౌరులూ పౌరుల కోపోద్రేకాలలో ఒక పోలీసు కానిస్టేబులూ మరణించారు.

ఆకాల్పుల విషయమై న్యాయ విచారణ జరపాలని ప్రతిపక్షపార్టీలన్నీ-కమ్యూనిస్టు సంయుక్తసోషలిస్టు స్వతంత్ర జనసంఘం-డిమాండు చేశాయి

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ ఆగస్టు 14

విజయవాడ రీజినల్ అసిస్టెంట్ మార్కెటింగు డైరెక్టరు నేడు అందజేసిన ఉత్పత్తి దారులనుండి ది 7-8-64న కొనుగోలుచేయబడిన బోనుధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు, రేక 220½ పౌనులు):

	75 %	100 %
ధాన్యం		
సంబర్లు: విజయవాడ	రు. 34 50	46 00
" కాకినాడ	—	—
" చిత్తూరు	42 00	56 00
అమ్ముడాలు: విజయవాడ	30 75	41 00
" తాడేపల్లిగూడెం	—	—
" కాకినాడ	—	—
" అమదాలవలస	33 50	44 88
సన్నకృష్ణ కాటుకలు:		
తాడేపల్లిగూడెం	—	—
సన్నాలు: అమదాలవలస	34 50	46 00
మొలకొలుకులు: నెల్లూరు	32 18	43 24
మిల్లు బియ్యం		
సంబర్లు: విజయవాడ	రు.	89 00
" కాకినాడ		69 00
అమ్ముడాలు: విజయవాడ		64 00
" తాడేపల్లిగూడెం		64 00
" కాకినాడ		64 00
" అమదాలవలస		64 00
సన్నకృష్ణ కాటుకలు:		
తాడేపల్లిగూడెం:		64 00
సంబర్లు: చిత్తూరు		64 00
సన్నాలు: అమదాలవలస		69 00
మొలకొలుకులు: నెల్లూరు		76 00
వేరుశనగ		
కాయలు విజయవాడ		92 00
" సంద్యాల		92 00
" ఆదోని		—
" విజయనగరం		—
పప్పు విజయవాడ		125 00
" సంద్యాల		125 00
" ఆదోని		—
" విజయనగరం		—
నూనె విజయవాడ		255 00
" సంద్యాల		255 00
" ఆదోని		—
" విజయనగరం		—
అపరాలు		
కందులు: విజయవాడ	రు.	81 00
" గుంటూరు		88 00
అమదాలవలస		80 84
మినుములు: విజయవాడ		71 00
" గుంటూరు		71 00
" అమదాలవలస		63 44
పెసలు: విజయవాడ		86 00
" గుంటూరు		88 0
" అమదాలవలస		86 34
శనగలు: విజయవాడ		77 00
నూనెలు		
అనంతపురం: తెల్లని		56 00
సంద్యాల: పచ్చని		55 00
తెల్లం		
అనకాపల్లి: మొదటిరకం		97 50
" మూడవరకం		77 50
చిత్తూరు మొదటిరకం		80 00
" మూడవరకం		61 88
జీడిపప్పు		
పేదపాలెం: అమెరికన్‌రకం	రు	700 00
" దేశవాళి		659 00
" బద్దలు		577 00
" ముక్కలు		491 00
మిర్చి		
జి2 ఒకటవ రకం గుంటూరు		170 00
జి రెండు 2వ రకం		165 00
జి2 తర్గ రకం	"	
నెయ్యి		
	పల్నాడు	దేశవాళి
గుంటూరులో	605 00	615 00
కొబ్బరికాయలు		
(వెయ్యింటికి ధరలు)	కొత్తవి:	పాతవి
విజయవాడ:	170 00	220 00
రాజమండ్రి	180 00	200 00
పాలకొల్లు	155 00	205 00
పసుపు		
దుగ్గిరాలలో: కొమ్ములు	రు	140 00
" కాస్పారు		154 00
" దుంపలు		123 00
కడపలో కొమ్ములు		143 00
" దుంపలు		—
జనపనార		
విజయనగరం: మొదటిరకం		66 98
రెండవరకం		61 62
మూడవరకం		56 26
అమదాలవలస మొదటిరకం		80 00
రెండవరకం		53 00
మూడవరకం		54 66





Agents for Assam Manipur Tripura Orissa Bihar Andhra West Bengal
BHARAT INDUSTRIES AND COMMERCIAL CORPORATON
Chowringhee Square, CALCUTTA 1.

సంపాదకవర్గం: కాళ్రగడ్డ కాశగోపాలరావు (అధ్యక్షులు) ఏటుకూరు బలరామమూర్తి, తుమ్మల వెంకటరామయ్య విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ఎడిటర్ ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాళ్రగడ్డ కాశగోపాలరావు స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-4.